# హైదరాబాద్ పల్స్

జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...



విలేకరులు కావలెను

హైదరాబాద్ పల్స్

"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాడ్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్

- Dr. RAHUL KUMAR 9989834020
- K. Naveen Kumar 94406 53413

www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad



సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 125 | పేజీలు : 08 | మంగళవారం | 12-05-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.


## కేసుతో బీజేపీకి సంబంధం లేదు

- బండి సంజయ్ కుమారుడిపై కేసు..
- స్పందించిన తెలంగాణ బీజేపీ చీఫ్
- బండి భగీరథ్‌పై నమోదైన కేసుతో బీజేపీకి సంబంధం లేదని స్పష్టీకరణ
- ఈ విషయం బండి సంజయ్ కుటుంబంలో జరిగిందని వ్యాఖ్య
- బండి సంజయ్ కుటుంబ ప్రమేయం ఉంటే విచారణ జరిపించాలన్న బీజేపీ చీఫ్



2

## ఇప్పటి వరకు చర్యలేవి?

### బండి భగీరథ్ అంశంపై డీజీపీని ప్రశ్నించిన సీఎం రేవంత్ రెడ్డి

- 8న ఫిర్యాదు వస్తే చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్న
- కేసులో సమగ్ర విచారణకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశం
- కేసు వివరాలను సీఎంకు వివరించిన డీజీపీ సీవీ ఆనంద్

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఈ నెల 8వ తేదీన ఫిర్యాదు వస్తే ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని డీజీపీ సీవీ ఆనంద్‌ను ప్రశ్నించారు. ఈ కేసులో వెంటనే విచారణ చేపట్టాలని డీజీపీని ఆదేశించారు. కేసులో సమగ్ర విచారణకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు.



2

## పునర్నిర్మాణాన్ని నెహ్రూ వ్యతిరేకించారు



2

- సర్దార్ పటేల్, రాజేంద్ర ప్రసాద్‌ల కృషి వల్లే ఆలయం పూర్తయిందని వెల్లడి
- బుజ్జగింపు రాజకీయాలు చేసే శక్తులు దేశంలో ఇప్పటికీ ఉన్నాయని విమర్శ
- రామాలయ నిర్మాణాన్ని కూడా కొందరు వ్యతిరేకించారని గుర్తు చేసిన మోదీ
- అభివృద్ధి, వారసత్వం రెండూ తమ ప్రభుత్వ అజెండా అని స్పష్టీకరణ

హైదరాబాద్ పల్స్,డెస్క్

ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూపై తీవ్ర విమర్శలు చేశారు. స్వాతంత్ర్యానంతరం గుజరాత్‌లోని సోమనాథ్ ఆలయ పునర్నిర్మాణాన్ని నెహ్రూ వ్యతిరేకించారని ఆరోపించారు. బుజ్జగింపు రాజకీయాల కోసం జాతీయ ఆత్మగౌరవాన్ని పక్కనపెట్టే శక్తులు దేశంలో ఇప్పటికీ ఉన్నాయని, అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. సోమనాథ్ ఆలయ పునర్నిర్మాణం జరిగి 75 ఏళ్లు పూర్తయిన

## ఒక రోజు సీఎంగా.. మరో రోజు ఎమ్మెల్యేగా.

- తమిళనాడు సీఎంగా బాధ్యతలు చేపట్టిన మరుసటి రోజే ఎమ్మెల్యేగా విజయ్ ప్రమాణ స్వీకారం
- సీఎంగా 'దేవుడిపై ప్రమాణం'.. ఎమ్మెల్యేగా 'మనస్సాక్షిగా ధ్రువీకరిస్తున్నాను' అంటూ ప్రమాణం
- పెరంబూర్ ఎమ్మెల్యేగా కొనసాగుతూ, తిరుచి ఈస్ట్ స్థానానికి రాజీనామా
- తొలిసారి అసెంబ్లీకి హాజరైన టీవీకే సభ్యులు.. కొత్త ప్రభుత్వానికి ప్రొటెం స్పీకర్ సూచనలు
- ప్రజాసేవకే ప్రాధాన్యత ఇవ్వాలని కొత్త ఎమ్మెల్యేలకు పిలుపు

హైదరాబాద్ పల్స్,డెస్క్

తమిళనాడు ముఖ్యమంత్రిగా నిన్న ప్రమాణ స్వీకారం చేసిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత సి. జోసెఫ్ విజయ్, సోమవారం ఎమ్మెల్యేగా ప్రమాణం చేశారు. కొత్తగా ఏర్పాటైన 17వ తమిళనాడు అసెంబ్లీ తొలి సమావేశాల సందర్భంగా ఈ కార్యక్రమం జరిగింది. ప్రొటెం స్పీకర్ కరుప్పియా నూతనంగా ఎన్నికైన శాసనసభ్యులందరితో ప్రమాణం చేయించారు.సీఎం విజయ్ తన ప్రమాణ



2




2

గృహహింస కేసులో

## సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

- ముందస్తు బెయిల్ దాఖలు చేసిన నిందితుడు
- నిందితుడు మద్యం మత్తులో భార్యపై దాడి చేశాడని ఆరోపణలు
- బెయిల్ తిరస్కరించిన సుప్రీంకోర్టు



2

మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా

## గద్వాల విజయలక్ష్మి

- తెలంగాణ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా గద్వాల విజయలక్ష్మి నియామకం
- ఆరుగురు సభ్యులను కూడా నియమించిన ప్రభుత్వం
- సభ్యుల్లో కాసోజు శంకరమ్మ, చిట్యాల శ్వేత తదితరులు
- ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం



2

కేంద్రంతో కలిసి

## పనిచేసేందుకు సిద్ధం

- తమతో కలిసి రావాలన్న మోదీ వ్యాఖ్యలపై రేవంత్ రెడ్డి స్పందన
- తమతో కలిసి రావాలని రేవంత్ కు చెప్పిన మోదీ
- కేంద్రంతో కలిసి పనిచేసేందుకు సిద్ధమన్న రేవంత్ రెడ్డి
- ప్రజల సంక్షేమం కోసం ఇచ్చిపుచ్చుకునే ధోరణి అవసరమని వ్యాఖ్య

## తెలంగాణకు ఏం ఇచ్చారు?

- ఏపీకి అడిగినన్ని నిధులు ఇస్తున్నారు.. తెలంగాణకు ఏం ఇచ్చారన్న పొన్నం ప్రభాకర్
- రజనగణన ఫారమ్‌లలో లోపాలు ఉన్నాయన్న పొన్నం
- బీసీలను విస్మరించారని విమర్శ
- గత 12 ఏళ్లలో తెలంగాణకు కేంద్రం ఇచ్చిన నిధులపై చర్చకు సిద్ధమని సవాల్



2

## పది తర్వాత డ్రాప్ అవుట్లు పెరుగుతున్నాయి

- ఎల్‌బీ స్టేడియంలో విద్యా వారోత్సవాలను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి
- విద్యా వ్యవస్థలోనూ తెలంగాణ ప్రాంతం దశాబ్దాలుగా వివక్షకు గురైందని వెల్లడి
- 4 అంశాలలో తెలంగాణను నీతిఆయోగ్ అభినందించిందని వ్యాఖ్య

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

విద్యా వ్యవస్థకు సంబంధించి రూ.1100 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నామన్న సీఎం రేవంత్ రెడ్డి, ఈ రంగంలోనూ తెలంగాణ ప్రాంతం దశాబ్దాలుగా వివక్షకు గురైందని తెలపారు. వివక్ష వల్లే 1969లో తెలంగాణ ఉద్యమం ప్రారంభమైందని, అప్పటి నుంచి దశాబ్దాల పాటు పోరాడి తెలంగాణ సాధించుకున్నామని గుర్తు చేశారు. వర్సిటీలు నిర్లక్ష్యానికి గురైతే మన విద్యా వ్యవస్థ ప్రమాణాలు పడిపోతాయని గ్రహించామని, ఉత్తమ విద్యా ద్వారానే మంచి సమాజాన్ని నిర్మించుకోగలుగుతామని వెల్లడించారు. హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో సీఎం రేవంత్



2

## మే 20 నుంచి టీఆర్ఎస్ జెండా పండుగలు

- నెల రోజుల పాటు వాడవాడలా టీఆర్ఎస్ జెండా పండుగలు
- రాజధాని నుంచి గ్రామస్థాయి వరకు జెండా పండుగ
- పార్టీ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు జెండా పండుగ




2

## ఇంధన నిల్వలపై కేంద్రం కీలక ప్రకటన

- మన దేశంలో మాత్రం ఇంధన సరఫరా సజావుగా సాగుతోందన్న సుజాత శర్మ
- చమురు రంగ కంపెనీలకు ప్యాకేజీ ఇచ్చే ఉద్దేశం లేదని స్పష్టీకరణ
- పెట్రోల్, డీజిల్ లేదా గ్యాస్ కొరత లేదన్న సుజాత శర్మ




2

హైదరాబాద్ పల్స్,డెస్క్

అంతర్జాతీయ మార్కెట్లో ఇంధన ధరల్లో తీవ్ర అస్థిరత ఉన్నప్పటికీ, మన దేశంలో మాత్రం ఇంధన సరఫరా సజావుగా సాగుతోందని పెట్రోలియం మరియు సహజవాయువు మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ తెలిపారు. దేశ ప్రజలు పొదుపు

# కేసుతో బీజేపీకి సంబంధం లేదు

మొదటి పేజీ తరువాయి

కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ తనయుడు బండి భగీరథ్‌పై నమోదైన కేసుతో బీజేపీకి సంబంధం లేదని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు స్పష్టం చేశారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఈ కేసులో చట్టం తన పని తాను చేసుకుపోతుందని ఆయన తెలిపారు.ఈ విషయం బండి సంజయ్ కుటుంబంలో జరిగిందని ఆయన తెలిపారు. బీజేపీ అంశం కాదని ఆయన స్పష్టం చేశారు. ఈ కేసులో బండి సంజయ్ కుటుంబ సభ్యుల ప్రమేయం ఉంటే విచారణ జరిపించాలని అన్నారు.

**మోదీ పర్యటనకు అసాధారణ స్పందన**

సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ బహిరంగసభకు అసాధారణ స్పందన వచ్చిందని రామచందర్ రావు అన్నారు. మోదీ పర్యటనతో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలలో స్పష్టమైన ప్రకంపనలు వచ్చాయని అన్నారు. ఈ సభ విజయవంతం కావడానికి నాయకులు, కార్యకర్తలు ఎంతో కృషి చేశారని అన్నారు.వైద్యులు, నర్సులు, న్యాయవాదులు, యువత, మహిళలు, వివిధ రంగాల నిపుణులు, హైదరాబాద్ నలుమూలల నుంచి బీజేపీ కార్యకర్తలతో కలిసి ఈ సభలో అపారమైన ఉత్సాహంతో పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి తరలివచ్చిన అశేష జనసమూహం, అక్కడ వెల్లివిరిసిన ఉత్సాహం, మోదీ నాయకత్వంపై, అలాగే 'వికసిత తెలంగాణ – వికసిత భారతదేశం' అనే దార్శనికతపై ప్రజలలో పెరుగుతున్న అచంచలమైన విశ్వాసానికి సజీవ నిదర్శనంగా నిలిచిందని రామచందర్ రావు అన్నారు.

# పునర్నిర్మాణాన్ని నెహ్రూ వ్యతిరేకించారు

మొదటి పేజీ తరువాయి

సందర్భంగా సోమవారం నిర్వహించిన 'సోమనాథ్అమృత్ మహోత్సవ్'లో ప్రధాని మోదీ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "1951లో సోమనాథ్ ఆలయ పునఃప్రతిష్ఠ కేవలం ఒక సాధారణ విషయం కాదు. అది భారతదేశ స్వతంత్ర నాగరిక స్పృహకు ప్రతీక" అని అన్నారు. స్వాతంత్ర్యానంతరం ఆలయ పునర్నిర్మాణానికి అంకితభావంతో పనిచేసిన సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్, తొలి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్‌ల సేవలను ప్రధాని కొనియాడారు. "500కు పైగా సంస్థానాలను ఏకం చేసి ఆధునిక భారతాన్ని నిర్మించిన సర్దార్ పటేల్, సోమనాథ్ పునర్నిర్మాణం ద్వారా మన ప్రాచీన వైభవాన్ని తిరిగి పొందుతున్నామన్న సందేశాన్ని ప్రపంచానికి ఇచ్చారు" అని మోదీ వివరించారు.అయితే, ఈ మహత్కార్యానికి నెహ్రూ నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురైందని మోదీ ఆరోపించారు. "ఆలయ పునర్నిర్మాణం కోసం సర్దార్ పటేల్, రాజేంద్ర ప్రసాద్ ఎంతో కృషి చేశారు. కానీ, వారికి నెహ్రూ జీ నుంచి ఎంత వ్యతిరేకత వచ్చిందో మనందరికీ తెలుసు. ఈ రోజు నేను ఆ వివరాల్లోకి వెళ్లడం లేదు. కానీ, సర్దార్ పటేల్ సంకల్పం ముందు ఏదీ నిలవలేదు. శతాబ్దాల అవమానాన్ని చెరిపేస్తూ సోమనాథ్ ఆలయం పునర్నిర్మితమైంది" అని మోదీ పేర్కొన్నారు.ఈ చారిత్రక నేపథ్యాన్ని ప్రస్తుత రాజకీయాలతో ముడిపెడుతూ.. "జాతీయ ఆత్మగౌరవం కంటే బుజ్జగింపు రాజకీయాలకే ప్రాధాన్యమిచ్చే శక్తులు ఇప్పటికీ ఉన్నాయి. అయోధ్యలో రామమందిర నిర్మాణం సమయంలోనూ ఇదే తరహా వ్యతిరేకత చూశాం. మనం ఇలాంటి సంకుచిత రాజకీయాలను దాటి ముందుకు సాగాలి. అభివృద్ధి, వారసత్వం రెండింటినీ కలిపి ముందుకు తీసుకెళ్లాలి" అని అన్నారు. గత పదేళ్లలో కాశీ విశ్వనాథ్ ధామ్, ఉజ్జయిని మహాకాల్ మహాలోక్, కేదార్‌నాథ్ పునర్నిర్మాణం వంటి ప్రాజెక్టుల ద్వారా దేశ సాంస్కృతిక పునరుజ్జీవనానికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందని మోదీ తెలిపారు. ఈ వేడుకలు కేవలం గతాన్ని గుర్తు చేసుకోవడం కోసం కాదని, రాబోయే వెయ్యేళ్లకు దేశానికి స్ఫూర్తినిచ్చే పండుగ అని ఆయన అభివర్ణించారు. అంతకుముందు ప్రధాని ఆలయంలో జరిగిన కుంభాభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా గద్వాల విజయలక్ష్మి

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా గద్వాల విజయలక్ష్మి నియమితులయ్యారు. మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్, ఆరుగులు సభ్యులను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. సభ్యులుగా కాసోజు శంకరమ్మ, చిట్యాల శ్వేత, శశికళ యాదవ రెడ్డి, సదాలక్ష్మి, రాధాబాయి, ఉజ్మా షకీరాలను నియమించారు. వీరి పదవీకాలం ఐదేళ్ల పాటు ఉంటుందని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ రాష్ట్రంలోని మహిళల హక్కులను పరిరక్షించడానికి, వారిపై జరుగుతున్న అన్యాయాలు, వేధింపులను అరికట్టడానికి ఏర్పాటు చేయబడిన చట్టబద్ధమైన సంస్థ. ఇది మహిళలకు న్యాయం చేకూర్చడం, సంక్షేమం మరియు సాధికారత కోసం పనిచేస్తుంది.

# ఒక రోజు సీఎంగా.. మరో రోజు ఎమ్మెల్యేగా.

మొదటి పేజీ తరువాయి

స్వీకారంలో రెండు విభిన్న పద్ధతులు పాటించడం చర్చనీయాంశమైంది. సీఎంగా ప్రమాణం చేసేటప్పుడు "ఆండవన్ మీదు ఆనైయగ" (దేవుడిపై ప్రమాణంగా) అని చెప్పిన ఆయన, సోమవారం ఎమ్మెల్యేగా ప్రమాణం చేసేటప్పుడు మాత్రం "ఉలమార ఉరుది కూరుగిరేన్" (మనస్సాక్షిగా ధ్రువీకరిస్తున్నాను) అని రాజ్యాంగబద్ధంగా ప్రమాణం చేశారు.ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విజయ్ పెరంబూర్, తిరుచి ఈస్ట్ నియోజకవర్గాల నుంచి గెలుపొందారు. ఆయన పెరంబూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా కొనసాగాలని నిర్ణయించుకుని, తిరుచి ఈస్ట్ స్థానానికి రాజీనామా చేశారు. దీంతో ఆ స్థానానికి త్వరలో ఉప ఎన్నిక జరగనుంది. విజయ్ ప్రమాణం చేసిన వెంటనే, టీవీకే సీనియర్ నేత ఎన్. ఆనంద్ (టి. నగర్), ఆధవ్ అర్జున (విల్లివాక్కం) కూడా ఎమ్మెల్యేలుగా ప్రమాణం చేశారు. తొలిసారి అధికారంలోకి రావడంతో టీవీకే సభ్యులు ఎంతో ఉత్సాహంగా సభలో అడుగుపెట్టారు.ఈ సందర్భంగా ప్రొటెం స్పీకర్ కరుప్పియా మాట్లాడుతూ కొత్త సభ్యులకు అభినందనలు తెలిపారు. అనేక సవాళ్లను అధిగమించి కొత్త నాయకత్వం ప్రజల నమ్మకాన్ని గెలుచుకుందని ప్రశంసించారు. "ప్రజలు మనల్ని సేవ చేయడానికి ఎన్నుకున్నారు. ఈ బాధ్యతను ప్రతి సభ్యుడు గుర్తించి చిత్తశుద్ధితో పనిచేయాలి" అని ఆయన పిలుపునిచ్చారు. పెరియార్, కామరాజర్, వేలు నాచియార్, అంజలై అమ్మాళ్ వంటి గొప్ప నేతల ఆశయాలను, హేతువాద, సామాజిక న్యాయ సూత్రాలను పాటిస్తూ కొత్త ప్రభుత్వం పనిచేయాలని ఆయన సూచించారు. 234 స్థానాలున్న తమిళనాడు అసెంబ్లీలో టీవీకే అతిపెద్ద పార్టీగా అవతరించి మిత్రపక్షాల మద్దతుతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.

# గృహహింస కేసులో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి

భార్యను ఏ భర్త కూడా పశువులా చూడకూడదని, ఆమెకు గౌరవంతో జీవించే సర్వ హక్కులు ఉన్నాయని సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఓ గృహహింస కేసు విచారణలో భాగంగా సుప్రీంకోర్టు ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. గృహహింస ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి ముందస్తు బెయిల్ కోసం వేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం విచారించింది. అనంతరం అతడి అభ్యర్థనను తోసిపుచ్చింది. అంతకుముందు పాట్నా హైకోర్టు కూడా అతని బెయిల్‌ను తిరస్కరించింది.నిందితుడు మద్యం మత్తులో భార్యపై దాడి చేశాడని బాధితురాలు తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. నేలపైకి తోయడంతో ఇటుక తగిలి ఆమె తలకు గాయమైందని అన్నారు. ఆ తర్వాత కర్రతోనూ దాడి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. నిందితుడు మూడు వివాహాలు చేసుకున్నాడని కోర్టుకు తెలిపారు. ఇప్పుడు న్యాయస్థానాన్ని ఆశ్రయించిన బాధితురాలు అతడి మొదటి భార్య.బాధితురాలి వాదనలు విన్న న్యాయస్థానం, "మీరు మీ భార్యను ఎందుకు కొట్టాలనుకున్నారు? ఇలాగే వేధిస్తే ఆమె మిమ్మల్ని వదిలి వెళ్ళిపోతుంది కదా. మీరు రెగ్యులర్ బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోండి" అని సూచించింది. నిందితుడి ముందస్తు బెయిల్‌ను తిరస్కరించింది.

# తెలంగాణకు ఏం ఇచ్చారు?

మొదటి పేజీ తరువాయి

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జనగణన, హౌస్ హోల్డ్ సర్వే ఫారమ్‌లలో తీవ్రమైన లోపాలు ఉన్నాయని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సర్వే ఫారమ్‌లో కేవలం ఎస్సీ, ఎస్టీ అనే ఆప్షన్లు మాత్రమే ఉన్నాయని, మెజారిటీ జనాభా కలిగిన బీసీల ప్రస్తావనే లేకపోవడం వారిని విస్మరించడమేనని మండిపడ్డారు. బీసీల అభివృద్ధికి కులగణన అత్యవసరమని, కేంద్రం ఈ విషయంలో వివక్ష చూపుతోందని ఆయన విమర్శించారు.తెలంగాణపై కేంద్రం చూపుతున్న వివక్షపై స్పందించాలని రాష్ట్ర బీజేపీ నేతలకు మంత్రి సవాల్ విసిరారు. గత 12 ఏళ్లలో కేంద్రం నుంచి తెలంగాణకు వచ్చిన నిధులపై సికింద్రాబాద్ క్లాక్ టవర్ వద్ద లేదా మరెక్కడైనా సరే బహిరంగ చర్చకు తాను సిద్ధమని ప్రకటించారు. ఏపీకి అడిగినన్ని నిధులు ఇస్తున్న కేంద్రం, తెలంగాణకు ఎన్ని నిధులు తెచ్చారో బీజేపీ నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రధాని మోదీ తెలంగాణ పర్యటనపై స్పందిస్తూ, "రాష్ట్రానికి ఏం ప్రాజెక్టులు ఇస్తారో చెప్పకుండా, బంగారం కొనొద్దు అని సలహాలు ఇవ్వడానికే మోదీ వచ్చారా?" అని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు అనేకసార్లు కేంద్ర మంత్రులను కలిసి విన్నవించినా నిధుల విడుదలపై స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాముడిని తాము కూడా పూజిస్తామని, అయితే బీజేపీలాగా ఓట్ల కోసం దేవుడిని వాడుకోమని స్పష్టం చేశారు.

# ఇప్పటి వరకు చర్యలేవి?

మొదటి పేజీ తరువాయి

.ప్రధానమంత్రి నరేంద్రమోదీ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లలో సిబ్బంది బిజీగా ఉన్నారని డీజీపీ సమాధానం చెప్పారు. కేసు వివరాలను ముఖ్యమంత్రికి వివరించారు.బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసు అంశంపై తెలంగాణ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ స్పందించింది. సీపీ నుంచి కమిషన్ ఛైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి పూర్తి వివరాలు తెప్పించుకున్నారు. విచారణ కోసం ప్రత్యేక బెంచ్ ఏర్పాటు చేశారు.కాగా, తన కుమార్తెను బండి భగీరథ్ వేధిస్తున్నారంటూ 17 ఏళ్ల బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పేట్‌బషీరాబాద్ పోలీసులు సెక్షన్ 11 రెడ్‌విత్ 12 ఆఫ్ పోక్సో యాక్ట్, బీఎన్ఎస్ 74, 75 సెక్షన్ల క్రింద శుక్రవారం రాత్రి కేసు నమోదు చేశారు. మరోవైపు, బాలికతో పాటు ఆమె తల్లిదండ్రులు డబ్బుల కోసం తనను బెదిరిస్తున్నారని శుక్రవారమే భగీరథ్ కరీంనగర్ రెండో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ముగ్గురిపై కేసు నమోదైంది.

# కేంద్రంతో కలిసి పనిచేసేందుకు సిద్ధం

మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర అభివృద్ధి కోసం రాజకీయాలను పక్కన పెట్టి కేంద్రంతో కలిసి పనిచేసేందుకు తాము సిద్ధమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. 'గుజరాత్ కు ఇచ్చినంత తెలంగాణకు కూడా ఇస్తాం. మాతో కలిసిరండి' అని ప్రధాని మోదీ ఇచ్చిన పిలుపును స్వాగతిస్తూ, పార్టీల ఐడియాలజీలు వేరైనా ప్రజల సంక్షేమం కోసం 'గివ్ అండ్ టేక్' (ఇచ్చిపుచ్చుకునే) ధోరణి అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా విజన్ 2047, 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యాలను చేరుకోవడానికి కేంద్రంతో కలిసి నడుస్తామని రేవంత్ చెప్పారు. ఎన్నోసార్లు కలిసినా కేంద్ర నుంచి ఆశించిన మద్దతు రాలేదని రేవంత్ అన్నారు. ప్రధాని 2 గంటల పాటు సమయం ఇస్తే తమ ప్రణాళికలను వివరిస్తామని చెప్పారు.

# మే 20 నుంచి టీఆర్ఎస్ జెండా పండుగలు

మొదటి పేజీ తరువాయి

తమ పార్టీ భావజాలాన్ని గ్రామస్థాయి వరకు తీసుకెళ్లేందుకు నెల రోజుల పాటు వాడవాడలా జెండా పండుగలు నిర్వహించనున్నట్లు కవిత నేతృత్వంలోని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) ప్రకటించింది. ఈ మేరకు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా మే 20 నుండి జూన్ 20 వరకు రాష్ట్ర రాజధాని, జిల్లా కేంద్రాలతో పాటు నియోజకవర్గ, మండల, గ్రామస్థాయి వరకు పెద్ద ఎత్తున టీఆర్ఎస్ జెండా పండుగ నిర్వహిస్తామని తెలిపింది.పార్టీ ఆవిర్భావ సభలో తెలిపిన పార్టీ విధానాలను, పాంచజన్య సిద్ధాంతాలను ప్రజలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు వివరిస్తారని వెల్లడించింది. నేడు తెలంగాణ ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఎక్కడికక్కడ గళమెత్తవలసిందిగా పార్టీ నాయకులను కార్యకర్తలకు ఇప్పటికే సూచించినట్లు తెలిపింది. అందులో భాగంగా రాష్ట్రస్థాయి అంశాలతో పాటు స్థానిక సమస్యల పట్ల కూడా అక్కడి శ్రేణులు స్పందించడం, అవసరమైనచోట పోరాటానికి సిద్ధంగా ఉంటారని తెలిపింది.టీఆర్ఎస్ జెండా పండుగలో భాగంగా కార్యకర్తలు సమాజంలోని ప్రతి వర్గానికి చేరువ కావాలని పిలుపునిచ్చింది. కలిసి వచ్చే వారిలో సమాజం పట్ల బాధ్యత, అంకితభావం కలిగిన చురుకైన కార్యకర్తలతో సమస్యలపై పోరాడాల్సిన అవసరం ఉందని తెలిపింది. రాజకీయ చైతన్యం నిండిన ఒక బలమైన జన సమూహాన్ని ప్రజా ఉద్యమాల కోసం నిర్మిద్దామని పిలుపునిచ్చింది.

# పది తర్వాత డ్రాప్ అవుట్లు పెరుగుతున్నాయి

మొదటి పేజీ తరువాయి

రెడ్డి విద్యా వారోత్సవాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు.

తెలంగాణను నీతిఆయోగ్ అభినందించింది

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 11 వేల టీచర్ల పోస్టులను భర్తీ చేసిందన్న సీఎం 60 రోజుల్లోనే పరీక్షలు నిర్వహించి, నియామకపత్రాలు అందించామని తెలిపారు. 20 ఏళ్లపాటు ప్రభుత్వ టీచర్లకు పదోన్నతులు ఉండలేదని ఆరోపించారు. వివాదాలకు తావులేకుండా 36 వేల మంది టీచర్లను బదిలీ చేశామని అన్నారు. 4 అంశాల్లో తెలంగాణను నీతిఆయోగ్ అభినందించిందని గుర్తు చేశారు. 27 వేల పాఠశాలల్లో 19 లక్షల మంది పేద విద్యార్థులు చదువుతున్నారని. రాష్ట్రంలో విద్యార్థులు, టీచర్ నిష్పత్తి 17:1 గా ఉందని అన్నారు.

పది తర్వాత డ్రాప్అవుట్లు పెరుగుతున్నాయి

ప్రభుత్వ విద్యావ్యవస్థలో ఉన్న లోపాలను మనం అధిగమించాలని సీఎం తెలిపారు. ఫలితాల్లో ప్రైవేటుతో పోలిస్తే ఎందుకు వెనకబడి ఉన్నామో ఆలోచించాలని కోరారు. కమిషన్ సిఫార్సుల ప్రకారం విద్యాశాఖకు నిధులు 15శాతానికి పెంచుతామని హామీ ఇచ్చారు. విదేశాల్లో విద్యా విధానంపై అధ్యయనం చేయాలని టీచర్లను పంపిస్తున్నామని, ఇప్పటికే కొంతమంది టీచర్లు ఫిన్లాండ్‌లో అధ్యయనం చేసి వచ్చారని పేర్కొన్నారు. విద్యతో పాటు పిల్లలను సాంకేతిక నైపుణ్యాలు, క్రీడల్లో తీర్చిదిద్దాలని, విద్యారంగంలో ఎన్నో మార్పులు వచ్చాయని వెల్లడించారు. మనం మాత్రం ఇంకా కాలం చెల్లిన సిలబస్‌నే కొనసాగిస్తున్నామని, టెన్ ప్లస్ టూ విధానం లేకపోవటం వల్ల పది తర్వాత డ్రాప్అవుట్లు పెరుగుతున్నాయని పేర్కొన్నారు.

కులవివక్షను రూపుమాపేందుకే ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బలవర్ధకమైన పోషకాహారం పెట్టాలని నిర్ణయించామని, మధ్యాహ్న భోజనంతో పాటు బ్రేక్‌ఫాస్ట్ పథకం పెట్టాలని నిర్ణయించామని, బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని కొన్ని స్కూళ్లల్లో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టామని రేవంత్ రెడ్డి తెలిపారు. 16 ఏళ్లుగా హాస్టల్ విద్యార్థులకు కాస్మోటిక్ ఛార్జీలు పెంచకపోతే ఈ ప్రభుత్వం పెంచిందని, 10 ఏళ్ల తర్వాత ఈ ప్రభుత్వమే విద్యార్థులకు డైట్ ఛార్జీలు పెంచిందని గుర్తు చేశారు. ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనార్టీలు అంటూ కులానికొక రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేశారని, వేర్వేరు రెసిడెన్షియల్స్ వల్ల కులవివక్ష పెరుగుతుందని తాము గ్రహించామని తెలిపారు. కులవివక్షను రూపుమాపేందుకే ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం చేపట్టామని, ప్రభుత్వ పాఠశాలలు దేశ భవిష్యత్‌ను నిర్మించే వేదికలుగా మారాలని కోరారు.క్యూర్ ప్రాంతంలో పాఠశాలల అభివృద్ధికి కేటాయించిన పలు కార్యక్రమాలకు సీఎం శ్రీకారం చుట్టారు. ఎల్‌బి స్టేడియంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, ప్రభుత్వ సలహాదారు కేకే, ఎమ్మెల్సీ కోదండరాం, విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ, వర్సిటీల వీసీలు హాజరయ్యారు. విద్యా వారోత్సవాల్లో పాల్గొనేందుకు పలు ప్రాంతాల నుంచి విద్యార్థులు తరలి వచ్చారు.

# ఇంధన నిల్వలపై కేంద్రం కీలక ప్రకటన

మొదటి పేజీ తరువాయి

మంత్రాన్ని పాటించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. మరోవైపు, పశ్చిమాసియాలో యుద్ధ ప్రభావం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన కీలక భేటీ నిర్వహించారు.అనంతరం సుజాత శర్మ మాట్లాడుతూ, చమురు రంగ కంపెనీలకు ప్యాకేజీ ఇచ్చే ఉద్దేశం లేదని అన్నారు. భారత మార్కెట్లో సాధారణ వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం తీసుకున్న సమర్థవంతమైన చర్యల వల్ల దేశంలో ముడి చమురు నిల్వలు సంతృప్తికరంగా ఉన్నాయని తెలిపారు. దేశంలో ప్రస్తుతం ఆయిల్ రిఫైనరీలు పూర్తిస్థాయిలో పనిచేస్తున్నాయని అన్నారు.మన దేశంలో పెట్రోల్, డీజిల్ లేదా గ్యాస్ కొరత లేదని స్పష్టం చేశారు. స్టాక్ తగినంత అందుబాటులో ఉందని తెలిపారు. గృహ అవసరాల కోసం ఎల్పీజీ సరఫరాను నిరంతరం కొనసాగిస్తున్నామని అన్నారు. గడిచిన మూడు రోజుల్లో 1 కోటి 14 లక్షల బుకింగ్‌లకు గాను 1 కోటి 26 లక్షల ఎల్పీజీ సిలిండర్లను గృహాలకు పంపిణీ చేసినట్లు తెలిపారు. వాణిజ్య సిలిండర్ల విక్రయాలు 17,000 టన్నులు, ఆటో ఎల్పీజీ విక్రయాలు 762 టన్నులు దాటినట్లు వెల్లడించారు.దేశ ప్రజలంతా పెట్రోల్, డీజిల్, గ్యాస్ వినియోగాన్ని తగ్గించాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారని గుర్తు చేశారు. సాధ్యమైన చోట మెట్రో, ఇతర ప్రజారవాణా వ్యవస్థలను ఉపయోగించాలని కోరారు. రైల్వేలకు ప్రాధాన్యత ఇవ్వాలని, విద్యుత్ వాహనాల వినియోగాన్ని పెంచాలని కోరారు. సంక్షోభ సమయంలో ఇంధనం కోసం అందరం కలిసి కట్టుగా కృషి చేయాలని ఆకాంక్షించారు.

# సమ్మర్ క్యాంపును ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ శ్రీవాణి రవికుమార్

**విద్యార్థులు బహుముఖ ప్రజ్ఞాశాలలుగా ఎదగాలి.... మున్సిపల్ చైర్మన్ శ్రీవాణి రవికుమార్**




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 11, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** విద్యార్థులు బహుముఖ ప్రజ్ఞాశాలుగా ఎదగాలని ఎండాకాలం సెలవులను పీఎం శ్రీ సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోని నైపుణ్యం పెంపొందించుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ అన్నారు. పీఎం శ్రీ సమ్మర్ క్యాంపును భువనగిరి పట్టణంలోని స్థానిక గంజి హై స్కూల్లో సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక పీఎం శ్రీ పాఠశాలలో నిర్వహిస్తున్న వేసవి శిబిరాన్ని ఏర్పాటు చేయడంపై అభినందనలు తెలిపారు. సెలవుల్లో విద్యార్థులు సెల్‌ఫోన్లకు పరిమితం కాకుండా, ఇలాంటి విజ్ఞానదాయకమైన క్యాంపుల్లో పాల్గొనడం అభినందనీయమని ఆమె కొనియాడారు. ప్రభుత్వ లక్ష్యం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం పీఎం శ్రీ పథకం ద్వారా పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి వసతులు కల్పిస్తున్నాయని ఆమె తెలిపారు. కేవలం పుస్తక జ్ఞానమే కాకుండా క్రీడలు, కళలు మరియు కమ్యూనికేషన్ స్కిల్స్‌లో విద్యార్థులు పట్టు సాధించాలని ఆమె ఆకాంక్షించారు. యోగా మరియు ధ్యానం వంటివి విద్యార్థుల్లో ఏకాగ్రతను పెంచి, ఒత్తిడి లేని చదువుకు తోడ్పడతాయని ఆమె విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు తయారు చేసిన హస్తకళలను, పెయింటింగ్స్ ను చైర్మన్ ఆసక్తిగా తిలకించి, వారి సృజనాత్మకతను మెచ్చుకున్నారు. పాఠశాలల అభివృద్ధికి మరియు విద్యార్థుల సంక్షేమానికి మున్సిపల్ కౌన్సిల్ తరపున ఎల్లప్పుడూ పూర్తి సహకారం ఉంటుందని ఆమె హామీ ఇచ్చారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఇటువంటి శిబిరాలకు పంపి, వారిలో దాగి ఉన్న నాయకత్వ లక్షణాలను వెలికి తీయాలని కోరారు. ప్రతి విద్యార్థిలోని ప్రత్యేక ప్రతిభను గుర్తించి, వారిని ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు మరియు ఇన్స్ట్రక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో రంగా కృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వార్డు కౌన్సిలర్లు మరియు విద్యా కమిటీ సభ్యులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులు 30 రోజుల్లో
# పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అల్టిమేటం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 11, సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:**
ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే ప్రతి ఫిర్యాదును బాధ్యతగా స్వీకరించి, నిర్ణీత గడువులో పరిష్కరించాలని సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి వివరాలు తెలుసుకుని, సమస్యల పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు తగిన సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సంగారెడ్డి పట్టణంలోని పలు ప్రాంతాల్లో మ్యాన్‌హోల్స్ తెరిచి ఉండటం ప్రమాదకరమని పేర్కొన్నారు. ప్రమాదాలు జరగకముందే వాటిని పరిశీలించి వెంటనే మూసివేయాలని మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశించారు. అలాగే ఆర్ అండ్ బి, రోడ్ల డివైడర్లపై ఏర్పాటు చేసిన పెద్ద పెద్ద ఫ్లెక్సీలు, పాత ఫ్లెక్సీలను తొలగించాలని సంబంధిత అధికారులకు సూచించారు. సింగూర్ డ్యాం వద్ద బారికేడ్లు, హెచ్చరిక సైన్ బోర్డులు లేవని తన దృష్టికి వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజల భద్రత దృష్ట్యా ప్రమాదాలు నివారించేందుకు వెంటనే బారికేడ్లు, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను 30 రోజులలోపు పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారంలో ఎలాంటి జాప్యం లేకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. జిల్లాలో డివిజన్ వారీగా నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాల్లో మొత్తం 108 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. అందులో కలెక్టరేట్‌కు 23, సంగారెడ్డి డివిజన్‌కు 27, ఆందోల్ డివిజన్‌కు 03, నారాయణఖేడ్ డివిజన్‌కు 27, జహీరాబాద్ డివిజన్‌కు 29 ఫిర్యాదులు అందినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు సంగీత, పాండు, జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం రద్దు..
# త్వరలో అమల్లోకి విబి-జి రామ్-జి చట్టం




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 11, మెయిన్ డెస్క్:**
కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ఉపాధి కల్పన కోసం ప్రతిష్టాత్మకమైన 'వికసిత్ భారత్ - గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్ (గ్రామీణ) చట్టం, 2025' ( విబి-జి రామ్ జి-2025) అమలుకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ ఏడాది జూలై 1 నుంచి దేశవ్యాప్తంగా ఈ కొత్త చట్టం అమల్లోకి రానుంది. 20 ఏళ్ల క్రితం నాటి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005 స్థానంలో ఈ కొత్త ఫ్రేమ్‌వర్క్‌ను ప్రభుత్వం తీసుకువచ్చింది. 2047 నాటికి 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని చేరుకోవడంలో భాగంగా ఈ మార్పులు చేసినట్లు గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ పేర్కొంది.

**గ్రామీణ కార్మికులకు మరింత భరోసా**

ఈ కొత్త చట్టం ప్రకారం.. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి కుటుంబానికి ఒక ఆర్థిక సంవత్సరంలో కల్పించే చట్టబద్ధమైన ఉపాధి దినాలను 100 నుంచి 125 రోజులకు పెంచారు. దీనివల్ల గ్రామీణ కుటుంబాలకు అదనపు ఆదాయ భద్రత లభించడంతో పాటు గ్రామీణాభివృద్ధి వేగం పుంజుకుంటుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ పథకం అమలు కోసం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం రూ.95,692 కోట్ల భారీ కేటాయింపులు చేసింది. వేతన చెల్లింపుల్లో పారదర్శకత, జవాబుదారీతనం, నిర్ణీత సమయంలోగా చెల్లింపులు జరిగేలా ఈ చట్టంలో కఠిన నిబంధనలు చేర్చారు. మరీ ముఖ్యంగా.. పని కోరిన వారికి నిర్ణీత సమయంలోగా పని కల్పించలేకపోతే, వారికి నిరుద్యోగ భృతిని అందించే నిబంధనను కూడా ఈ చట్టంలో పొందుపరిచారు. ఇది గ్రామీణ కార్మికులకు మరింత భరోసానిస్తుంది. వేతనాల పంపిణీలో ఎక్కడా జాప్యం జరగకుండా ఉండేందుకు పటిష్టమైన సాంకేతిక వ్యవస్థను కూడా ప్రభుత్వం రూపొందించింది. ఈ పథకంలో మహిళా కార్మికుల భాగస్వామ్యాన్ని పెంచేందుకు చట్టం ఒక వినూత్న నిబంధనను ప్రవేశపెట్టింది. పని ప్రదేశాల్లో శిశు సంరక్షణ కోసం ప్రత్యేక సౌకర్యాలు కల్పించనున్నారు. పని స్థలంలో ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది పిల్లలు ఉంటే, వారిని చూసుకోవడానికి ఒక మహిళా కార్మికురాలిని ప్రత్యేకంగా నియమిస్తారు. దీనివల్ల మహిళలు ఎటువంటి ఆందోళన లేకుండా తమ పనిని కొనసాగించే అవకాశం కలుగుతుంది.

## భార్యకు గౌరవంగా జీవించే హక్కుంది.. పశువులా చూడకండి : సుప్రీంకోర్టు




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 11, సెంట్రల్ డెస్క్:**
భార్యను జంతువులా చూసే హక్కు భర్తకు లేదని, పెళ్లి చేసుకున్నంత మాత్రాన ఆమె బానిస కాదని సుప్రీంకోర్టు ధర్మాసనం పేర్కొంది. భార్యకు కూడా ఆత్మగౌరవంతో జీవించే హక్కు ఉందని తెలిపింది. గృహ హింస కేసులో నిందితుడికి ముందస్తు బెయిల్ విచారణలో కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. పాట్నా హైకోర్టు ముందస్తు బెయిల్‌ను తిరస్కరించడంతో నిందితుడు సుప్రీంకోర్టును ఆశ్రయించగా, అక్కడ కూడా అతనికి చుక్కెదురైంది. న్యాయమూర్తులు అరవింద్ కుమార్, పి.బి. వరాలేలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. నిందితుడు తన మొదటి భార్యపై మద్యం మత్తులో దాడి చేశాడని ప్రాసిక్యూషన్ ఆరోపించింది. ఆమెను నేలపైకి నెట్టివేయడంతో తలకు ఇటుక తగిలిందని, ఆ తర్వాత కర్రతో దాడి చేశాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతేకాకుండా.. నిందితుడికి మొత్తం మూడు పెళ్లిళ్లయ్యాయని, దాడి తర్వాత బాధితురాలికి ఎటువంటి ఆర్థిక సాయం అందించలేదని ప్రాసిక్యూషన్ కోర్టుకు తెలిపింది. అయితే.. సదరు మహిళతో తనకు పెళ్లే కాలేదని నిందితుడు వాదించాడు.

**కోర్టు ఘాటు వ్యాఖ్యలు..**

విచారణ సందర్భంగా జస్టిస్ వరాలే స్పందిస్తూ.. భార్య పట్ల ఈ విధంగా ప్రవర్తించడానికి ఎటువంటి సమర్థన లేదన్నారు. "భార్యను జంతువులా చూడాల్సిన అవసరం లేదు" అని ఆయన మండిపడ్డారు. జస్టిస్ కుమార్ కూడా నిందితుడి ప్రవర్తనను ప్రశ్నించారు. "మీరు భార్యను ఎందుకు కొట్టాలనుకుంటున్నారు? రెగ్యులర్ బెయిల్ కోసం వెళ్ళండి" అని సూచించారు. నిందితుడికి ముగ్గురు భార్యలు ఉన్నారన్న ఆరోపణలపై స్పందిస్తూ.. మీరు ఇలాగే కొడితే ఇప్పుడున్న భార్య కూడా మిమ్మల్ని వదిలి వెళ్ళిపోతుంది అని వ్యాఖ్యానించారు. లీగల్ ఎయిడ్ కార్యక్రమాల ద్వారా తమకు ఎదురైన అనుభవాలను జస్టిస్ కుమార్ ఈ సందర్భంగా పంచుకున్నారు. పోలీస్ స్టేషన్లలో నమోదయ్యే గృహ హింస కేసుల్లో మద్యం సేవించడం, ఆ తర్వాత భార్యలపై దాడి చేయడం అనేది ఒక సాధారణ పద్ధతిగా మారిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. "చాలా కేసుల్లో మహిళలు తమ భర్తలు మద్యం సేవించడాన్ని అభ్యంతరం చెప్పడం లేదు కానీ, తాగిన తర్వాత తమపై దాడి చేయడాన్ని మాత్రం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు" అని జడ్జి పేర్కొన్నారు. నిందితుడిపై ఉన్న ఆరోపణలు తీవ్రమైనవని, ఈ దశలో ముందస్తు బెయిల్ ఇవ్వడం సాధ్యం కాదని పేర్కొంటూ ధర్మాసనం పిటిషన్‌ను తిరస్కరించింది.

## నేడు శ్రీ ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవ వేడుకలు.....

**శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో భక్తి శ్రద్ధలతో కార్యక్రమం**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 11, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో మంగళవారం శ్రీ ఆంజనేయ స్వామి వారి బ్రహ్మోత్సవ వేడుకలకు ఆలయాలు సిద్ధమయ్యాయి. మంగళవారం ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వైదిక బ్రాహ్మణులు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ వివరించారు. ఆలయ శాశ్వత అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ ట్రస్ట్ అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. శ్రీ ఆంజనేయ స్వామి వారికి ఉత్సవ మూలమూర్తుల విగ్రహాలకు పంచామృత, మాన్య సూక్త అభిషేకాలు, అష్టోత్తర శత నాగవల్లి దళార్చన, వడమాల సమర్పణ, విశేషాలంకరణ, హనుమాన్ చాలీసా పారాయణం, మహా నైవేద్య నివేదన పూర్ణహుతి, మాన్య సూక్త మూలమంత్ర హవనములు, మహదాశిర్వచనం తీర్థ ప్రసాద వితరణ అన్న ప్రసాద వితరణ రాత్రి 7 గంటలకు పల్లకి సేవ మహోత్సవ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. భక్తులు అధిక సంఖ్యలో పూజా కార్యక్రమంలో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు. కార్యక్రమం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు జరిగాయి.

## ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం : జిల్లా ఎస్పీ

**ఫిర్యాదుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి సమస్యలు ఓపికగా విన్న జిల్లా ఎస్పీ.**


**ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎస్.హెచ్.ఓలకు ఆదేశాలు.**

**జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపిఎస్**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 11, సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:**
ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఫిర్యాదుదారుల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారుల సమస్యలను ఓపికగా విని, సంబంధిత అంశాలపై ఎస్.హెచ్.ఓలతో ఫోన్ ద్వారా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. జిల్లా ప్రజలను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ, స్థానిక పోలీస్ స్టేషన్‌లలో సమస్యలు పరిష్కారం కాకపోతే ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా, మధ్యవర్తుల అవసరం లేకుండా నేరుగా జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

## గడ్డి... విద్యుత్తు వైర్
# మెటీరియల్ దగ్ధం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 11, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం బొందుగుల గ్రామంలో ఇద్దరూ రైతులకు సంబంధించిన 15 ఎకరాల స్థలంలోని గడ్డి, విద్యుత్తు వైర్ మెటీరియల్ దగ్ధమైంది. సోమవారం జరిగిన సంఘటనలో గుర్తు తెలియని వ్యక్తులు ఈ ఘాతుకానికి పాల్పడినట్లు రెండు లక్షల రూపాయల నష్టం వాటిల్లినట్టు బాధిత రైతులు మర్ల రమేష్, మర్ల అనిల్ తెలిపారు.

# ఉత్తమ ర్యాంకు లు సాధించిన విద్యార్థులను సన్మానించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 11, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : రాజపేట మండలం**

రఘునాథపురం గ్రామం సంగిశెట్టి నర్సయ్య మెమోరియల్ ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో 10వ తరగతి ఫలితాలలో రాజపేట మండల మొదటి ర్యాంకు సాధించిన కీసరి ప్రజ్వల్ కి, రెండవ ర్యాంకు సాధించిన శెట్టి భానుశ్రీ కి ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య చేతులమీదుగా సన్మాన కార్యక్రమం జరిగింది. రాష్ట్ర కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి, రఘునాథపురం మాజీ ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్ ఇద్దరి విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాన్ని అందజేసి భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో రఘునాథపురం గ్రామశాఖ అధ్యక్షులు బింగి రమేష్, యాదాద్రి భువనగిరి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బల్ల యాదేశ్, యువజన కాంగ్రెస్ రాజపేట మండల అధ్యక్షులు బల్ల మహేష్, రఘునాథపురం గ్రామ ఉపసర్పంచ్ కలకుంట్ల కల్యాణి రాజు, చింతపండు శ్రీనివాస్, చింతపండు శ్రీధర్, చల్లురు చిన్నపోచయ్య, గోలి ఉదయ్ కిరణ్, గోలి భాను ప్రకాష్, బల్ల హరీష్, కలకుంట్ల సంపంత్, డొంకనేన భాస్కర్ పాల్గొన్నారు.

# పేదవారి సొంతింటి కల నెరవేర్చిన ప్రభుత్వం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 11, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :**
పేదవారి సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం మండలం చల్లూరు గ్రామంలో రేణికుంట బిక్షపతి ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భీమగాని రూప బాలనర్సయ్య గౌడ్, ఉప సర్పంచ్ బొంత సుధాకర్, వార్డు సభ్యులు, రాజపేట మండల అధ్యక్షులు నమిలే మహేందర్ గౌడ్, బుడిగె పెంటయ్య గౌడ్, ఎంపీడీవో, ఎంపీవో, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు వేసవి ఉపశమనం..పని ప్రదేశంలో టెంట్ ఏర్పాటు

**సర్పంచ్ డాక్టర్ చందవత్ రమేష్ నాయక్**



**హైదరాబాద్ పల్స్, మే 11, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:**
డోర్నకల్ మండలం జోగ్యతండా గ్రామపంచాయతీలో ఉపాధి హామీ కూలీల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామపంచాయతీ ప్రత్యేక చర్యలు చేపట్టింది. మండుతున్న ఎండల కారణంగా కూలీలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో స్థానిక సర్పంచ్ డాక్టర్ చందావత్ రమేష్ నాయక్ సోమవారం పని ప్రదేశంలో టెంట్ ఏర్పాటు చేయించారు. వేసవికాలంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల నుంచి కూలీలకు రక్షణ కల్పించేందుకు ఈ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. టెంట్ ఏర్పాటు చేయడంతో కూలీలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ప్రశాంతి, గ్రామ అధ్యక్షులు శివరాం నాయక్, వార్డ్ సభ్యులు చందావత్ దాసు, వాంకుడోత్ బుజ్జి శ్రీను, గుగులోతు జానకి రామానాయక్, చందావత్ మల్సూర్ పాల్గొన్నారు. అలాగే సాంకేతిక సహాయకుడు నరేష్, ఫీల్డ్ అసిస్టెంట్ తేజావత్ మంగీలాల్, వర్క్ కోఆర్డినేటర్లు బానోతు నరేష్, చందావత్ వినోద్, మాజీ ఎంపీటీసీ చందావత్ వెంకన్న, సీనియర్ నాయకులు బానోతు భీమా, దస్సింగ్, చందావత్ హేమ్లా, బద్రు, సోమ్లాతో పాటు యువకులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ సర్పంచ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

# దేశ ప్రజలకు విజ్ఞప్తి! పెట్రోల్, డీజిల్ పై కేంద్రం కీలక ప్రకటన

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 11, సెంట్రల్ డెస్క్:**
ప్రపంచవ్యాప్తంగా ఇంధన సరఫరా గొలుసులో అనిశ్చితి నెలకొన్నప్పటికీ, భారత్‌లో పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ కొరత లేదని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ధరల అస్థిరత ఉన్నప్పటికీ, ప్రభుత్వం తీసుకున్న ముందస్తు చర్యల వల్ల దేశీయంగా సరఫరా నిరంతరాయంగా కొనసాగుతోందని సోమవారం ఒక ప్రకటనలో హామీ ఇచ్చింది. దేశవ్యాప్తంగా ఇంధన పరిస్థితిపై జరిగిన అంతర-మంత్రిత్వ సమావేశంలో సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ మాట్లాడుతూ, వినియోగదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని వెల్లడించారు.

**నిల్వలు పుష్కలం.. రిఫైనరీలు సిద్ధం!**
దేశంలో ముడి చమురు నిల్వలు స్థిరంగా ఉన్నాయని, మన రిఫైనరీలు వాటి పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నాయని ప్రభుత్వం తెలిపింది. "దేశవ్యాప్తంగా ఏ ఒక్క రిటైల్ అవుట్‌లెట్ (పెట్రోల్ బంక్) లోనూ నిల్వలు ఖాళీ కాలేదు. గృహ వంట అవసరాలకు తగినంత ఎల్‌పీజీ నిల్వలు ఉన్నాయి" అని సుజాత శర్మ స్పష్టం చేశారు. గత మూడు రోజుల్లోనే రికార్డు స్థాయిలో 1.26 కోట్ల ఎల్‌పీజీ సిలిండర్‌లను గృహాలకు పంపిణీ చేసినట్లు ఆమె గణాంకాలతో వివరించారు.

**పెట్రోల్ కోసం క్యూ కట్టకండి:లి కేంద్రం సీరియస్ వార్నింగ్**

ప్రధాని పిలుపు: 'ఏడు విజ్ఞప్తులు' పాటించండి. దేశంపై ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ప్రజలందరూ ఇంధన పొదుపు చర్యలు పాటించాలని ప్రభుత్వం కోరింది. ఆదివారం సికింద్రాబాద్ వేదికగా ప్రధాని నరేంద్ర మోడీ చేసిన ఏడు కీలక విజ్ఞప్తులను ఈ సందర్భంగా మంత్రిత్వ శాఖ పునరుద్ఘాటించింది. పెట్రోల్, డీజిల్ వాడకాన్ని తగ్గించి, దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని ప్రధాని కోరారు.



**ప్రధాని సూచించిన పొదుపు మంత్రాలు:**
ప్రజా రవాణా:సాధ్యమైనంత వరకు వ్యక్తిగత వాహనాలకు బదులు మెట్రో, బస్సు వంటి ప్రజా రవాణాను వాడాలి.
**కార్ పూలింగ్:** ఆఫీసులకు లేదా ఇతర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు కార్‌పూలింగ్ పద్ధతిని ఎంచుకోవాలి.
**ఎలక్ట్రిక్ వాహనాలు:** పర్యావరణ హితమైన ఎలక్ట్రిక్ వాహనాల వాడకాన్ని పెంచాలి.
**రైల్వే రవాణా:** వస్తువుల రవాణా కోసం రోడ్డు మార్గం కంటే రైల్వేలకే ప్రాధాన్యత ఇవ్వాలి.
**ఇంటి నుంచే పని:** సాధ్యమైన చోట వర్క్ ఫ్రమ్ హోమ్ విధానాన్ని పాటించి ప్రయాణాలను తగ్గించుకోవాలి.
**పెట్రోల్ షాక్:** అప్పులు చేస్తేనే! త్వరలోనే భారీగా ధరల పెంపు?

**దిగుమతుల భారం తగ్గించుకుందాం!**


కేవలం ఇంధనమే కాకుండా, వంట నూనెలు, రసాయన ఎరువుల దిగుమతుల కోసం దేశం భారీగా విదేశీ మారక ద్రవ్యాన్ని వెచ్చిస్తోందని ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపడం ద్వారా రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలని, తద్వారా విదేశీ మారకాన్ని ఆదా చేయవచ్చని ప్రధాని సూచించారు. అలాగే, రాబోయే ఏడాది కాలం పాటు విదేశీ ప్రయాణాలను తగ్గించుకుని, స్వదేశీ ఉత్పత్తులకే ప్రాధాన్యత ఇవ్వాలని పౌరులకు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత ఆర్థిక సవాళ్లను అధిగమించడానికి ప్రతి పౌరుడు తన రోజువారీ జీవితంలో శక్తిని ఆదా చేయడానికి ప్రయత్నించాలని పెట్రోలియం మంత్రిత్వ శాఖ కోరింది.

# కొంపముంచిన ఫేస్‌బుక్ దోస్తాన్.. రూ.12.7 లక్షలకు కుచ్చుటోపీ

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 11, సెంట్రల్ డెస్క్:**
సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త పద్ధతుల్లో అమాయకులను నిండా ముంచేస్తున్నారు. తాజాగా మధ్యప్రదేశ్ కు చెందిన ఓ వ్యక్తి, ఫేస్‌బుక్ లో పరిచయమైన ఓ మహిళను నమ్మి ఏకంగా రూ.12.7 లక్షలు పోగొట్టుకున్నాడు. లండన్ నుంచి బహుమతులు పంపిస్తున్నానని, 95,000 పౌండ్ల నగదు ఇస్తానని చెప్పి మోసగాళ్లు అతన్ని బుట్టలో వేసుకున్నారు.

**మాయమాటలతో వల..**
బాధితుడికి కొన్ని రోజుల క్రితం ఫేస్‌బుక్‌లో ఓ మహిళ నుంచి ఫ్రెండ్ రిక్వెస్ట్ వచ్చింది. ఆమె తనను తాను లండన్ నివాసిగా పరిచయం చేసుకుంది. కొద్దిరోజుల చాటింగ్ తర్వాత ఆమె బాధితుడికి సుమారు 95,000 పౌండ్ల విలువ గల భారత కరెన్సీలో రూ.12.7 లక్షల బహుమతులు పార్శిల్‌గా పంపిస్తున్నట్లుగా నమ్మించింది. అయితే, కొద్దిరోజుల తర్వాత బాధితుడికి కస్టమ్స్ అధికారులమంటూ అంటూ ఫోన్ వచ్చింది. 'మీ పేరు మీద విదేశాల నుంచి భారీ నగదు, గిఫ్ట్‌లు వచ్చాయని, వాటిని తీసుకోవాలంటే కస్టమ్స్ డ్యూటీ చెల్లించాలని' అంటూ తెలిపారు. ఆ తర్వాత ఇన్‌కం టాక్స్, ఫారిన్ కరెన్సీ ఎక్స్ఛేంజ్, ప్రాసెసింగ్ ఫీజుల పేరుతో రకరకాల ఛార్జీలను బాధితుడి నుంచి వసూలు చేశారు. ఆ మహిళ కూడా ఫోన్ చేసి, తాను పంపిన డబ్బు రాకపోతే చట్టపరమైన ఇబ్బందులు వస్తాయని భయపెట్టింది. దీంతో బాధితుడు విడతల వారీగా మొత్తం రూ.12.7 లక్షలను మోసగాళ్లు చెప్పిన ఖాతాల్లోకి బదిలీ చేశాడు.

**చివరికి నిజం తెలుసుకుని..**
అయితే, తాను డబ్బు కట్టినా పార్శిల్ అందకపోవడం, అవతలి వ్యక్తి మరిన్ని నిధుల కోసం ఒత్తిడి చేయడంతో బాధితుడికి అనుమానం వచ్చి పోలీసులను ఆశ్రయించాడు.




అనంతరం తాను హనీ ట్రాప్, గిఫ్ట్ స్కామ్‌కు గురైనట్లు గుర్తించి లబోదిబోమన్నాడు. ప్రస్తుతం సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి, ఆ బ్యాంకు ఖాతాల వివరాల ఆధారంగా దర్యాప్తు ముమ్మరం చేశారు

# రూపాయి రక్తకన్నీరు: మోదీ హెచ్చరించిన మరుసటి రోజే!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 11, సెంట్రల్ డెస్క్:**
దేశీయ కరెన్సీ రూపాయి విలువ సోమవారం నాటి ట్రేడింగ్‌లో భారీగా కుప్పకూలింది. అంతర్జాతీయ మార్కెట్‌లో అమెరికన్ డాలర్‌తో పోలిస్తే రూపాయి ఏకంగా ?95.17కి పడిపోయింది. 2026 సంవత్సరంలో రూపాయి నమోదు చేసిన అత్యంత కనిష్ట స్థాయి ఇదే కావడం గమనార్హం. పశ్చిమాసియాలో ముదురుతున్న ఉద్రిక్తతలు, ఆకాశాన్ని తాకుతున్న ముడిచమురు ధరలు, దేశీయ స్టాక్ మార్కెట్ల పతనం ఇన్వెస్టర్ల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీశాయి. చిత్రమైన విషయం ఏమిటంటే, ప్రధాని నరేంద్ర మోదీ దేశ ఆర్థిక స్థితిగతులపై పౌరులను అప్రమత్తం చేసిన మరుసటి రోజే ఈ పతనం సంభవించింది. ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ.. ప్రపంచ ఆర్థిక అనిశ్చితిని ఎదుర్కోవడానికి భారతీయులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. పెట్రోల్, డీజిల్ వినియోగం తగ్గించాలని, అనవసర విదేశీ ప్రయాణాలు మానుకోవాలని, ఏడాది పాటు బంగారం కొనుగోళ్లను వాయిదా వేయాలని ఆయన కోరారు. ప్రభుత్వం ముందే ఊహించినట్లుగానే విదేశీ మారక నిల్వలపై ఒత్తిడి పెరుగుతూ రూపాయి విలువ క్షీణించింది.

**ముడిచమురు ధరల మంట.. డాలర్‌కు డిమాండ్!**
రూపాయి పతనానికి ప్రధాన కారణం ముడిచమురు ధరలు పెరగడమే. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ ధర 4.17% పెరిగి బ్యారెల్‌కు 105.5కి చేరింది. మధ్యప్రాచ్యంలో ఇరాన్-అమెరికా మధ్య ఉద్రిక్తతలు పెరగడం చమురు సరఫరాకు ఆటంకం కలిగిస్తుందనే భయాలు నెలకొన్నాయి. భారత్ తన చమురు అవసరాల కోసం 85% దిగుమతులపైనే ఆధారపడుతోంది. ధరలు పెరిగితే దిగుమతి బిల్లు భారమై, డాలర్లకు డిమాండ్ పెరుగుతుంది. ఫలితంగా రూపాయి విలువ క్రమంగా దిగజారుతోంది.




**ట్రంప్ నిర్ణయం.. ప్రపంచ మార్కెట్ల అస్థిరత**
ఇరాన్ పంపిన శాంతి ప్రతిపాదనను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తిరస్కరించడం అంతర్జాతీయంగా మంటలు పుట్టించింది. పాకిస్థాన్ మధ్యవర్తిత్వం వహించినప్పటికీ, ట్రంప్ ఆ ప్రతిపాదనలను "ఆమోదయోగ్యం కాదు" అని తేల్చిచెప్పడంతో పశ్చిమాసియాలో సుదీర్ఘ పోరాటం తప్పదనే సంకేతాలు వెలువడ్డాయి. ఈ అనిశ్చితి నేపథ్యంలో ఇన్వెస్టర్లు డాలర్‌ను సురక్షితమైన ఆస్తిగా భావించి పెట్టుబడులు మళ్లించడంతో డాలర్ ఇండెక్స్ 98.20కి ఎగబాకింది.

**స్టాక్ మార్కెట్లలో భారీ నష్టాలు**
రూపాయి బలహీనతకు తోడు దేశీయ ఈక్విటీ మార్కెట్లు కూడా కుప్పకూలాయి. సోమవారం ఉదయం నుంచే అమ్మకాల ఒత్తిడి పెరగడంతో సెన్సెక్స్ 1,071 పాయింట్లు, నిఫ్టీ 305 పాయింట్లు మేర నష్టపోయాయి. సెన్సెక్స్ 76,256 వద్ద, నిఫ్టీ 23,871 వద్ద ట్రేడ్ అయ్యాయి. ఇండియా విక్స్ (భయ సూచీ) 18 మార్కును దాటింది. ఎస్‌బీఐ, టైటాన్, భారతీ ఎయిర్‌టెల్ వంటి దిగ్గజ సంస్థల షేర్లు భారీగా నష్టపోయాయి.

# ప్రజావాణి అర్జీలు సత్వరమే పరిష్కరించాలని అధికారులకు కలెక్టర్ ఆదేశాలు....

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 11, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : భువనగిరి ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను** సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డితో కలిసి ప్రజల నుంచి వచ్చిన 75 అర్జీలను స్వీకరించారు. అందులో రెవెన్యూ శాఖకు 47, జిల్లా పంచాయతీ శాఖకు 8, పంచాయతీరాజ్ శాఖకు 3, ఎస్సీ డెవలప్‌మెంట్‌కు 3, గ్రామీణాభివృద్ధి శాఖకు 2, విద్యాశాఖకు 2, ఉపాధి కల్పన శాఖకు 2, మున్సిపాలిటీకి 2 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్, సర్వే అండ్ ల్యాండ్స్, మైన్స్, ఫిషరీస్, వ్యవసాయ, జిల్లా సంక్షేమ శాఖలకు ఒక్కొక్కటి చొప్పున అర్జీలు అందినట్లు పేర్కొన్నారు. అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఉద్యోగుల బదిలీల ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. కొన్ని శాఖలు ఉద్యోగుల వివరాలు అందజేయలేదని, వెంటనే సమర్పించాలని ఆదేశించారు. జిల్లాలో రైతులు పండించిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, ట్యాబ్ ఎంట్రీలను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సూచించారు. రైతులకు ఎలాంటి




ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, టెంట్లు తదితర మౌలిక వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు.

# రాజకీయాలకు అతీతంగా బొల్లారం డివిజన్ అభివృద్ధి

**ప్రతి కాలనీని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నాం..**
**ఒకే రోజు 19 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**
**ప్రజాఅవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలకు రూపకల్పన..**
**పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి.**

**బొల్లారం, హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 11:** రాజకీయాలకు అతీతంగా బొల్లారం డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దుతున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం బొల్లారం డివిజన్ పరిధిలోని బాలాజీ నగర్, బీసీ కాలనీ, బీరప్ప బస్తి, గాంధీ నగర్, ఐడిఎ కాలనీ, కె.బి.ఆర్ కాలనీ, లక్ష్మీ నగర్, శ్రీ రామ్ నగర్, వైఎస్ఆర్ కాలనీలలో 19 కోట్ల రూపాయలు అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, యూజీడి నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న బొల్లారం డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తూ వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతున్నామని తెలిపారు. దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న తాగునీటి సమస్యను సైతం పరిష్కరించడం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులకు రూపకల్పన చేయబోతున్నట్లు తెలిపారు. అభివృద్ధిలో పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ



కార్యక్రమంలో అమీన్పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, మాజీ జడ్పిటిసి బాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు హనుమంత్ రెడ్డి, చంద్రారెడ్డి, సిఐ రవీందర్ రెడ్డి, ఈఈ సురేష్, డిఈ వెంకటరమణ, మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆత్మ రక్షణకు కరాటే దోహదం..

**ప్రతి ఒక్కరు స్వీయ రక్షణ కోసం కరాటే నేర్చుకోవాలి**
**క్రీడల పట్ల ఆసక్తి కలిగిన ఎమ్మెల్యే దొరకడం అదృష్టం..**
**సినీ నటుడు సుమన్..**
**విజేతలకు సినీ నటుడు సుమన్ తో కలిసి బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్..**



**పటాన్చెరు, హైదరాబాద్ ఫాల్స్ న్యూస్, మే 11 :** ప్రస్తుత సమాజంలో స్వీయ రక్షణ కోసం విద్యార్థినిలు, మహిళలు తప్పకుండా కరాటే నేర్చుకోవాలని.. దీని ద్వారా మానసిక ప్రశాంతత.. శారీరక ధారుడ్యత లభిస్తుందని సినీ నటుడు సుమన్ అన్నారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని భారతరత్న పీవీ నరసింహారావు ఆడిటోరియంలో ఎమ్మెల్యే జిఎంఆర్ సౌజన్యంతో.. లక్కీ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన గూడెం విష్ణువర్ధన్ రెడ్డి స్మారక పదవ జాతీయస్థాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీల ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, కేరళ రాష్ట్రాల నుంచి క్రీడాకారులు హాజరయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో హీరో సుమన్ మాట్లాడుతూ క్రీడల పట్ల ఆసక్తి కలిగి.. నిరంతరం క్రీడల అభివృద్ధికి నిబద్ధతతో కృషి చేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి దొరకడం పటాన్చెరు నియోజకవర్గం ప్రజల అదృష్టమని అన్నారు. గత పది సంవత్సరాలుగా జాతీయస్థాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీలకు సహకారం అందించడం పట్ల అభినందనలు తెలిపారు. తాను విద్యార్థి దశ నుండి మార్షల్ ఆర్ట్స్ ని నేర్చుకోవడం ప్రారంభించామని.. 50 సంవత్సరాలు గడిచిన ఇంకా ఆసక్తి తగ్గలేదని తెలిపారు. చదువుతోపాటు క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా ఏడాది పొడవునా వివిధ అంశాల్లో క్రీడా పోటీలు




నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర జాతీయ స్థాయి క్రీడలకు పటాన్చెరు కేంద్రంగా నిలవడం సంతోషకరమని




అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, వెంకట్ రెడ్డి, వెంకటేష్, షకీల్, రామ్మోహన్, వినోద్ రెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

# వాట్సాప్‌లో 'పెళ్లి పత్రిక' మెసేజ్.. క్లిక్ చేయగానే రూ. 5 లక్షలు స్వాహా!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 11, సెంట్రల్ బ్యూరో:** వాట్సాప్‌లో వచ్చిన ఓ పెళ్లి పత్రిక (వెడ్డింగ్ కార్డ్) మెసేజ్.. బెంగళూరుకు చెందిన ఓ వ్యాపారి కొంపముంచింది. ఆ పత్రికను డౌన్‌లోడ్ చేసుకున్న పాపానికి క్షణాల్లో ఆయన అకౌంట్ నుంచి ఏకంగా రూ. 5 లక్షలు మాయమయ్యాయి. జాతీయ మీడియాలో వచ్చిన కథనాల ప్రకారం.. బెంగళూరుకు చెందిన నూర్ నహిద్ ఖాన్ (42) అనే వ్యాపారి వాట్సాప్ నంబర్‌కు గుర్తుతెలియని వ్యక్తుల నుంచి ఓ మెసేజ్ వచ్చింది. 'మా వివాహానికి మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాం. వేడుక పూర్తి వివరాల కోసం కింద జతచేసిన ఇన్విటేషన్‌ను డౌన్‌లోడ్ చేసుకోండి' అని ఆ మెసేజ్‌లో ఉంది. దానికింద ఓ ఫైల్ కూడా ఉంది. నిజమేనని నమ్మిన ఆయన ఆ మెసేజ్ కింద ఉన్న 'ఏపీకే' ఫైల్‌ను డౌన్‌లోడ్ చేశాడు. ఆ ఫైల్ డౌన్‌లోడ్ అయిన వెంటనే, ఓ నకిలీ యాప్ ఇన్‌స్టాల్ అయ్యి ఆయన ఫోన్ మొత్తం సైబర్ నేరగాళ్ల ఆధీనంలోకి వెళ్లిపోయింది. ఆ యాప్ ద్వారా ఫోన్‌లోని గూగుల్ పే, ఇతర బ్యాంకింగ్ యాప్స్, కెమెరా, వ్యక్తిగత సమాచారం మొత్తం హ్యాకర్లకు చిక్కింది. ఫలితంగా, ఏప్రిల్ 16న తెల్లవారుజామున 4:45 నుంచి 4:54 గంటల మధ్యలో ఆయన బ్యాంకు ఖాతా నుంచి పలు యూపీఐ లావాదేవీల ద్వారా రూ. 5,00,440 చోరీకి గురయ్యాయి. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు ఐటీ చట్టం (సెక్షన్ 66సి, 66డి), భారతీయ న్యాయ సంహిత -2023 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ముఠా నగరంలో చాలా మందికి ఇలాంటి లింకులు పంపి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. సాధారణంగా డిజిటల్ పెళ్లి పత్రికలు ఫొటోలు (జెపిఈజి /పి.ఎన్.జి), వీడియోలు (ఎం.పి.4) లేదా పీడీఎఫ్ రూపంలో మాత్రమే వస్తాయి. కానీ ఏపీకే ఫైల్ అనేది ఆండ్రాయిడ్ ఫోన్లలో యాప్‌లను ఇన్‌స్టాల్ చేయడానికి ఉపయోగించే





ఫార్మాట్.. 'వాట్సాప్‌లో తెలిసినవారు, తెలియనివారు ఎవరు ఏపీకే ఫైల్స్ పంపించినా పొరపాటున కూడా డౌన్‌లోడ్ చేయవద్దు. పెళ్లి పత్రికల ముసుగులో వస్తున్న ఈ కొత్తరకం స్కామ్ పట్ల ప్రజలు డిజిటల్ అవగాహన పెంచుకోవాలి' అని ప్రముఖ క్రిప్టో సంస్థ 'కాయిన్‌డీసీఎక్స్' వ్యవస్థాపకుడు సుమిత్ గుప్తా హెచ్చరించారు.

# బండి భగీరథను వెంటనే అరెస్టు చేయాలి....

## బిఆర్ఎస్ మండల అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి

**కళ్ళకు నల్ల బ్యాడ్జీలతో బిఆర్ఎస్ నాయకుల నిరసన...**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 11, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథను వెంటనే అరెస్టు చేయాలని రాజపేట బిఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ డిమాండ్ చేశారు. సోమవారం విలకర్ల సమావేశంలో మాట్లాడుతూ... కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథను వెంటనే అరెస్టు చేయాలని వి6 మాజీ రిపోర్టర్ ప్రస్తుత బీజేపీ నాయకులు సంగప్ప ను కుడా అరెస్టు చేసి అమ్మాయికి తగిన న్యాయం చేయాలన్నారు. బండి సంజయ్ రోజు ధర్మం న్యాయం కోసం గొంతు చించుకొని మాట్లాడుతారు కదా బాలిక విషయంలో మీ ధర్మం ఎటు పోయిందన్నారు. మీరు ధర్మం వైపు నిలబడతారా? లేక అధర్మం వైపు నిలబడతారా? అనీ దేశ ప్రజలందరూ వేచి చూస్తున్నారన్నారు. దేశంలో మహిళలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత నీపై లేదా అని ప్రశ్నించారు. ఇట్టి వ్యవహారంపై రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నోరు మెదపకపోవడం పై ఆశ్చర్యంగా ఉందన్నారు. తెల్లారి లేస్తే కేసీఆర్ ఫ్యామిలీ గురించి మాట్లాడే కాంగ్రెస్ నాయకులారా బండి సంజయ్ కుమారుడు చేసిన ఈ బాగోతం మీ కంటికి కనిపిస్తలేదా మీరు ఎందుకు మాట్లాడలేకపోతున్నారన్నారు. వెంటనే బండి సంజయ్ ను మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్ర గోకుల జస్వంత్, మదర్ డైరీ



డైరెక్టర్ సంధిల భాస్కర్ గౌడ్, బెడిద వీరేశం, మర్ల నాగరాజు, బొంగోని ఉప్పలయ్య గౌడ్, దగ్గుల విష్ణు, అంకతి నరసయ్య, గంధమల సురేష్ లు పాల్గొన్నారు.

# వెన్నారం గ్రామానికి నూతన గ్రామ పంచాయతీ, అంగన్‌వాడీ భవనాలకు శంకుస్థాపన



**హైదరాబాద్ పల్స్, మే 11, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:** డోర్నకల్ మండలం పరిధిలోని వెన్నారం గ్రామంలో గ్రామ అభివృద్ధికి మరో ముందడుగు పడింది. గత ప్రభుత్వ హయాంలో గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రైవేట్ భవనంలో కొనసాగుతుండగా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామ ప్రజలకు శాశ్వత సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపట్టారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్ ఆదేశాలతో వెన్నారం గ్రామానికి నూతన గ్రామ పంచాయతీ భవనం నిర్మాణానికి తోడు అంగన్‌వాడీ భవనం మంజూరైంది. గ్రామ ప్రజలకు మెరుగైన పరిపాలనా సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం కాంగ్రెస్ పార్టీ ఉపసర్పంచ్ మల్లయ్య చేతుల మీదుగా గ్రామ పంచాయతీ భవనం మరియు అంగన్‌వాడీ భవనాల నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రాము, జక్కుల వెంకన్న పవని, శెట్టి వెంకన్న, వార్డు సభ్యులు,సత్యం , నాగేశ్వరరావు, మహిళా అధ్యక్షురాలు కళావతి, గ్రామ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ఉప సర్పంచ్ మల్లయ్య, ఎన్నో ఏళ్లుగా గ్రామ పంచాయతీ కార్యాలయం అద్దె భవనంలో కొనసాగుతుండటంతో ఇబ్బందులు ఎదుర్కొన్నామని, ఇప్పుడు శాశ్వత భవనాల నిర్మాణం చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. అలాగే అంగన్‌వాడీ భవనం నిర్మాణంతో చిన్నారులకు మెరుగైన సౌకర్యాలు అందనున్నాయని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ అభివృద్ధి పనులు పూర్తయిన తర్వాత గ్రామ ప్రజలకు పరిపాలనా సేవలు మరింత సులభతరం కావడంతో పాటు మహిళలు, చిన్నారులకు కూడా మెరుగైన సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయని నాయకులు పేర్కొన్నారు.

# మొదుగుగడ్డతండాలో కాంగ్రెస్ కమిటీ ఏర్పాటు

**గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి నాయకుల సంకల్పం**



**హైదరాబాద్ పల్స్, మే 11, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:** మహబూబాబాద్ జిల్లా సీరోలు మండలం మొదుగుగడ్డతండా గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టీపీసీసీ సూచనల మేరకు నిర్వహించిన సమావేశంలో గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరై కొత్త కమిటీకి మద్దతు తెలిపారు. గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా దరావత్ రామా, ఉపాధ్యక్షుడిగా గుగులోతు హుస్సేన్ నాయక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మాలోతు రవి ఎంపికయ్యారు. మాజీ వైస్ ఎంపీపీ వెంకన్న నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నాయకులు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు సేవ చేయడమే తమ లక్ష్యమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతి ఇంటికీ చేరేలా కృషి చేస్తామని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయానికి కార్యకర్తలంతా ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కోఆర్డినేటర్ మరియు ఉపాధ్యక్షుడిగా దరావత్ గణేష్, రైతు సంఘం అధ్యక్షుడిగా భూక్యా రాంబాబు, రైతు సంఘం ఉపాధ్యక్షుడిగా గుగులోతు బుజ్జిబాబు, చీఫ్ సెక్రటరీ మరియు సోషల్ మీడియా కన్వీనర్‌గా దరావత్ మోహన్ నాయక్ బాధ్యతలు చేపట్టారు. కమిటీ సభ్యులుగా ఆంగోతు రమేష్, భూక్యా మంగత, గుగులోతు టేజ్యా, జాటోతు రామూర్తి, మాలోతు రాము, గుగులోతు వెంకన్న, మల్లు, బా శంకర్, దరావత్ బిచ్చు నాయక్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గుగులోతు వెంకన్న, దరావత్ వీరు, రాందాస్ నాయక్, బానోతు రమేష్, మౌళి తదితరులు పాల్గొన్నారు.

# వీఓఏలకు న్యాయం చేయాలి...లేకపోతే 18 నుంచి నిరవధిక సమ్మె : ఏఐటీయూసీ



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 11, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** ఆసిఫాబాద్‌లో జేఏసీ ఆధ్వర్యం లో జిల్లా కలెక్టర్ హరిత, ఎమ్మెల్యే కోవ లక్ష్మికి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ మాట్లాడుతూ, సెర్ప్ పరిధిలో పనిచేస్తున్న వీఓఏలను ప్రభుత్వం శ్రమ దోపిడికి గురి చేస్తోందని ఆరోపించారు. వీఓఏలకు కనీస వేతనం రూ. 20 వేల అమలు చేయాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే 58 జీవోను రద్దు చేసి అర్హులైన వారికి పదోన్నతులు ఇవ్వాలని కోరారు. డిమాండ్లపై ప్రభుత్వం స్పందించకపోతే ఈ నెల 18 నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేపడతామని హెచ్చరించారు. సమ్మెతో గ్రామాల్లో పొదుపు సంఘాల కార్యకలాపాలు ప్రభావితమవుతాయని తెలిపారు

# ప్రజల సంక్షేమం, ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ లక్ష్యం

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**ప్రతి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**

**రాజపేటలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**






**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 11, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సోమవారం పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమాలకు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. మొదటగా మండల కేంద్రంలోని పురాతన శివాలయాన్ని సందర్శించిన బీర్ల ఐలయ్య అక్కడ నిర్మించనున్న ఫంక్షన్ హాల్‌కు భూమి పూజ నిర్వహించారు. భక్తులకు సౌకర్యవంతంగా ఉండే విధంగా అన్ని వసతులతో ఈ ఫంక్షన్ హాల్‌ను నిర్మించనున్నట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధి ద్వారా ఆధ్యాత్మిక వాతావరణం మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. అనంతరం పుట్ట హనుమాన్ ఆలయాన్ని సందర్శించి ఆలయ ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఆలయాల భద్రత, పరిశుభ్రత, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనలో భాగంగానే ఈ పనులు చేపడుతున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తూ చర్యలు తీసుకుంటోందని చెప్పారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ల్యాబ్ భవనం, అదనపు గదిని ప్రారంభించారు. విజ్ఞాన ఆధారిత విద్యను ప్రోత్సహించేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. అలాగే పెరుగుతున్న విద్యార్థుల సంఖ్యను దృష్టిలో ఉంచుకొని నిర్మించిన అదనపు పాఠశాల భవనాన్ని ప్రారంభించి విద్యార్థులకు అంకితం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారి విద్యాభ్యాసం పై ఆరా తీశారు. అనంతరం 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఉచిత సమ్మర్ క్యాప్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వేసవి కాలంలో ఎండ తీవ్రత నుంచి రక్షణ కల్పించేందుకు విద్యార్థులు, యువత, ప్రజలకు ఈ సమ్మర్ క్యాప్‌లు ఉపయోగపడతాయని తెలిపారు. ప్రజల సంక్షేమం, ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీర్ల ఐలయ్య రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి, విద్యా రంగ అభివృద్ధి, ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ప్రతి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ భాస్కరరావు, డీఈవో కందుల సత్యనారాయణ, సర్పంచి కోయ మధు, ఎంపీడీవో నాగవేణి, ఎంఈఓ చందా రమేష్, క్యాంప్ ఇంచార్జి తడ్కరాజు, ఉపసర్పంచి నమిల కేదారి గౌడ్, అభయాంజనేయ స్వామి దేవాలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ, రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, జిల్లా కార్యదర్శి ఇంజ నరేష్, రాజపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, మాజీ అధ్యక్షులు బీర్రు లవన్, మాడోత్ విఠల్ నాయక్, స్థానిక ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, ఉపాధ్యాయులు, ఆలయ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను చేనేత శాలువాతో సత్కరించారు

## సువేందు దూకుడు..! బంగ్లా బోర్డర్లో

# కంచెకు 600 ఎకరాలు-6 కీలక నిర్ణయాలు..!



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 11, కలకత్తా:** పశ్చిమ బెంగాల్లో తొలిసారి బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేసి సీఎం అయిన సువేందు అధికారి తన మార్కు దూకుడు మొదలుపెట్టేశారు. ముఖ్యంగా మమతా బెనర్జీ ప్రభుత్వం గత కొన్నేళ్లుగా అమలు చేయకుండా మూలనపడేసిన ప్రాజెక్టుల దుమ్ము దులుపుతున్నారు. కేంద్రంతో వైరం కారణంగా మమత పట్టించుకోని బంగ్లాదేశ్ సరిహద్దులో కంచె ఏర్పాటు వ్యవహారంపైనా కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇవాళ తొలిసారి కేబినెట్ సమావేశం ఏర్పాటు చేసిన సీఎం సువేందు అధికారి .. పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో బంగ్లాదేశ్ సరిహద్దుల్లో కంచె ఏర్పాటు కోసం బీఎస్ఎఫ్ కు 600 ఎకరాల భూమి బదలాయింపు 45 రోజుల్లో చేపట్టాలని నిర్ణయించారు. అలాగే రాష్ట్రంలో ఇంకా ప్రారంభం కాని జనగణన ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని నిర్ణయించారు. దీంతో పాటు కేంద్ర ప్రభుత్వ ఆయుష్మాన్ భారత్ పథకాన్ని వెంటనే అమలు చేసేలా ఆదేశాలు ఇచ్చారు. రాష్ట్రంలో ఐఏఎస్, ఐపీఎస్, డబ్ల్యూబీపీఎస్ అధికారులను శిక్షణ కోసం ఇతర రాష్ట్రాలకు గతంలో మమతా బెనర్జీ ప్రభుత్వం పంపలేదు. దీన్ని మార్చి ఇప్పుడు వారందరినీ ఇతర రాష్ట్రాలకు పంపేందుకు వీలుగా సువేందు నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు గత సంవత్సరాల్లో నియామక అవకాశాలు కోల్పోయిన అభ్యర్థులకు ఐదేళ్ల వయో సడలింపును ప్రకటించారు. అలాగే రాష్ట్రంలో భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) ను తక్షణమే అమలు చేయాలని ఆదేశించారు. గత ప్రభుత్వం బీఎన్ఎస్ (భారతీయ న్యాయ సంహిత)ను అమలు చేయలేదు. ఈ రోజు నుంచి దీనిని అమలు చేస్తున్నామని సువేందు తెలిపారు.

## ప్రతిపక్షాలే ఉండకూడదన్నదే మోదీ లక్ష్యం..

# అభివృద్ధికి సహకరించమంటే రాజకీయాలా?

**ఏకపార్టీగా బీజేపీ ఉండాలన్నదే మోదీ భావన : భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**


**తెలంగాణలో బీజేపీ పప్పులు ఉడకవు, మళ్లీ గెలిచేది కాంగ్రెస్సే : ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 11, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** దేశంలో ఇతర రాజకీయ పార్టీలు ఉండవద్దు అనే లక్ష్యంతో మోదీ పని చేస్తున్నారని, సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర భవిష్యత్ కోసం, అభివృద్ధి కోసం మోదీని సహకరించాలని కోరారని, కానీ, రాజకీయాలు మాట్లాడనని చెప్పిన మోదీ రాజకీయాలు మాట్లాడారని భువనగిరి ఎంపీ, చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు ఏ విధంగా గుజరాత్ మోడల్ కి సహకరించారో ఇప్పుడు తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి మోడీని కోరారని , మన్మోహన్ సింగ్ ఇచ్చినట్లు ఇస్తే ఇప్పుడు ఇచ్చే దాంట్లో సగం కూడా రావు అని మోదీ అనడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే అనేక జాతీయ సంస్థలు ఏర్పడ్డాయన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక మత విద్వేషాలు రెచ్చగొట్టడం తప్ప చేసింది ఏం లేదని, ప్రతిపక్ష పార్టీలను నిర్వీర్యం చేసి దేశంలో ఏక పార్టీగా బీజేపీ ఉండాలని మోదీ భావిస్తున్నారని ఎంపీ చామల ఆరోపించారు. మీరు అనుకున్నది సాధించాలంటే తనతో కలువు అని రేవంత్ రెడ్డిని మోడీ అన్నారని, దేశంలో ప్రతిపక్ష పార్టీలకు బలమైన నాయకులు ఉండవద్దు అని మోడీ ఉద్దేశ్యమా ఆయన ప్రశ్నించారు. మోదీతో ఉంటేనే అభివృద్ధి జరుగుతుందా? మోదీ దేశంలో అన్ని రాష్ట్రాలకు ప్రధాన మంత్రి అని, కేంద్రం ఫెడరల్ సిస్టంలో అన్ని రాష్ట్రాలను సమానంగా చూడాలని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. గత రెండున్నరేళు ్లగా సందర్భం వచ్చినప్పుడల్లా రేవంత్ రెడ్డి ప్రధాని, కేంద్ర మంత్రులను కలుస్తూ తెలంగాణ రాష్ట్ర పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని పలుమార్లు విజ్ఞాపన పత్రాలు అందజేశారన్నారు.

**తెలంగాణలో బీజేపీ పప్పులు ఉడకవు, మళ్లీ గెలిచేది కాంగ్రెస్సే : ప్రభుత్వ విప్, బీర్ల ఐలయ్య**

పశ్చిమ బెంగాల్ లా తెలంగాణను కైవసం చేసుకుంటున్నామని మోదీ పగటి కలలు కంటున్నారని, ఆ రాష్ట్రంలో బీజేపీ ఎలా గెలిచిందో దేశ ప్రజలందరు చూశారని ప్రభుత్వ విప్, బీర్ల ఐలయ్య విమర్శించారు. సోమవారం ఆయన మీడియాతో మట్లాడుతూ తెలంగాణలో బీజేపీ పప్పులు ఉడకవని, మళ్లీ గెలిచేది కాంగ్రెస్సే అని, తిరిగి సీఎం అయ్యేది రేవంత్ రెడ్డినే అని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు ఒక కల, తెలంగాణపైన మోదీవి పగటికలలు అని మండిపడ్డారు. ప్రతి రాష్ట్రంలో అధికారం కావాలని వారు అడ్డదారిలో ప్రయత్నం చేస్తున్నారని, వాపును చూసి బీజేపీ బలుపు అనుకుంటోందని బీర్ల ఐలయ్య మండిపడ్డారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి వచ్చినా కాంగ్రెస్ కు పోటీ కాదని, బీఆర్ఎస్ అవయవదానం వల్లనే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ కి 8 సీట్లు వచ్చాయని ఆయన ఆరోపించారు. పట్టణాల్లో తమ పార్టీ ఉందని బీజేపీ చెప్పుకుందని, కానీ, మున్సిపల్ ఎన్నికల్లో ఎన్నీ సీట్లు వచ్చాయో తెలుసు అని ఎద్దేవా చేశారు.



## కాంట్రాక్టు ఉద్యోగుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 11, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, మెడికల్ కాలేజీ, ఏరియా ఆసుపత్రి కాగజ్‌నగర్‌తో పాటు వివిధ సీహెచ్‌సీలలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు ఓ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించింది. ప్రతి నెలా వేతనాలు ఆలస్యంగా చెల్లించడంతో ఉద్యోగులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోగే ఉపేందర్ తెలిపారు. కొన్ని ఏజెన్సీలు ఈపీఎఫ్ డబ్బులు సక్రమంగా జమ చేయడం లేదని, ఈఎస్ఐ కార్డులు, గుర్తింపు కార్డులు, పే స్లిప్‌లు ఇవ్వడం లేదని ఆరోపించారు. ప్రతి నెల 5వ తేదీలోపు జీతాలు చెల్లించాలని, కనీస వేతనం రూ.26 వేల అమలు చేయాలని, ఈపీఎఫ్, ఈఎస్ఐ వివరాలు ఉద్యోగులకు అందించాలని కోరారు.

## పారిగాంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు భూమి పూజ




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 11, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్-టి మండలం పరిగాం గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్సీ దండే విఠల్ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. కమ్యూనిటీ హాల్‌ను గ్రామ ప్రజలకు శుభకార్యాలు, సమావేశాలు నిర్వహించుకునేలా అన్ని వసతులతో నిర్మిస్తామని పేర్కొన్నారు. గ్రామ సమస్యలను స్థానికులు ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు


## ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ నితిక పంత్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 11, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఎస్పీ నితిక పంత్ ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను స్వయంగా విని, చట్టప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మొత్తం 10 ఫిర్యాదులు అందగా, సమస్యల పరిష్కారంపై పోలీస్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి అవసరమైన సూచనలు చేశారు. ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని ఎస్పీ సూచించారు.

# హిందూ సన్యాసి చిన్మయ్ దాస్‌కు బెయిల్ నిరాకరణ : బంగ్లాదేశ్ హైకోర్టు జడ్జిమెంట్




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 11, ఢాకా:** బంగ్లాదేశ్‌లో నిర్బంధంలో ఉన్న హిందూ సన్యాసి, 'సమ్మిలిత సనాతని జాగరణ్ జోటే' ప్రతినిధి బ్రహ్మచారి చిన్మయ్ కృష్ణ దాస్‌కు న్యాయస్థానంలో చుక్కెదురైంది. 2024లో జరిగిన జూనియర్ లాయర్ సైఫుల్ ఇస్లాం అలిఫ్ హత్య కేసులో ఆయన దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను బంగ్లాదేశ్ హైకోర్టు ఆదివారం తిరస్కరించింది. చట్టోగ్రామ్‌లోని దిగువ కోర్టులో ఈ హత్య కేసుకు సంబంధించి సాక్షుల వాంగ్మూల నమోదు ప్రక్రియ ప్రస్తుతం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలోనే హైకోర్టు ధర్మాసనం బెయిల్ మంజూరు చేయడానికి నిరాకరించిందని చిన్మయ్ దాస్ తరపు న్యాయవాది అపూర్బ కుమార్ భట్టాచార్య మీడియాకు వెల్లడించారు. అయితే, దాస్‌పై నమోదైన ఇతర నాలుగు కేసుల బెయిల్ పిటిషన్లపై జస్టిస్ కె.ఎం. జాహిద్ సర్వార్, జస్టిస్ షేక్ అబు తాహెర్‌లతో కూడిన ధర్మాసనం సోమవారం విచారణ జరపనుంది. 2024 నవంబర్ 25న దేశద్రోహం ఆరోపణలపై చిన్మయ్ దాస్‌ను ఢాకా విమానాశ్రయంలో అరెస్టు చేశారు

# సిర్పూర్ పేపర్ మిల్లులో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించాలి

### సిర్పూర్ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 11, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** హైదరాబాద్‌లో కార్మిక శాఖ కార్యదర్శి దాసరి హరిచందనను కలిసిన సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు, సిర్పూర్ పేపర్ మిల్లులో తక్షణం గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించాలని కోరారు.గత ఎనిమిదేళ్లుగా కార్మిక సంఘం ఎన్నికలు జరగకపోవడంతో కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం లేదని తెలిపారు. యాజమాన్యం కనీస సౌకర్యాలు కల్పించక కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ విషయంపై కార్మిక శాఖ కార్యదర్శి సానుకూలంగా స్పందించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 11, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు అదనపు కలెక్టర్ యువరాజ్ మార్మాట్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో పాల్గొని బాలికల ప్రత్యేక టాయిలెట్ల నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో బాలికలకు ప్రత్యేక టాయిలెట్లు నిర్మిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు వేసవి శిబిరాల ద్వారా క్రీడలు, డ్రాయింగ్, చిత్రలేఖనంలో శిక్షణ అందిస్తున్నామని, 10వ తరగతి, ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రత్యేక కోచింగ్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి లత, మున్సిపల్ చైర్మన్ ఆకాష్, వైస్ చైర్మన్ అహ్మద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కుప్పకూలిన బంగారం స్టాక్స్: దెబ్బకొట్టిన ప్రధాని మోదీ స్టేట్ మెంట్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 11, మెయిన్ డెస్క్:** ప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలు బులియన్ మార్కెట్ ను దెబ్బకొట్టాయి. తీవ్రంగా ప్రభావితం చేశాయి. ప్రత్యేకించి జ్యువెలరీ స్టాక్స్ కుప్పకూలాయి. ఆయా కంపెనీల షేర్లన్నీ ఢమాల్ అయ్యాయి. ఈ ఉదయం స్టాక్ మార్కెట్ ప్రారంభమైన వెంటనే జ్యువెలరీ షేర్లన్నీ కూడా పతనం అయ్యాయి. టైటాన్, కళ్యాణ్ జ్యువెలర్స్, సెన్కో గోల్డ్, గోల్డియం ఇంటర్నేషనల్ వంటి ప్రముఖ బంగారు స్టాక్‌లు భారీ పతనాన్ని చవిచూశాయి.హైదరాబాద్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రధాని మోదీ చేసిన ప్రసంగానికి పెట్టుబడిదారులు స్పందించడమే ఈ షార్ప్ క్రాష్‌కు ప్రధాన కారణం. సంవత్సరం పాటు బంగారం కొనుగోళ్లను నిలిపివేయాలని మోదీ సూచించారు. బంగారాన్ని కొనకుండా ఉండాలని కోరారు. వర్క్ ఫ్రమ్ హోమ్ పద్ధతులను అవలంబించాలని, దేశీయ లేదా అంతర్జాతీయ అనవసర ప్రయాణాలను తగ్గించుకోవాలని చెప్పారు.కరోనా సమయంలో వర్క్ ఫ్రమ్ హోమ్, ఆన్‌లైన్ సమావేశాలు, వీడియో కాన్ఫరెన్స్‌లు వంటి అనేక వ్యవస్థలను అవలంబించామని, వాటికి అలవాటుపడ్డామని కూడా మోదీ గుర్తు చేశారు. ఇప్పుడు కూడా ఆ పద్ధతులను తిరిగి ప్రారంభించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. అది జాతీయ ప్రయోజనాలకు అత్యవసరమని, వాటికి మళ్లీ ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.ప్రపంచవ్యాప్తంగా బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధరలు పెరుగుతున్నందున దేశీయ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు భారీ నష్టాలను ఎదుర్కొంటున్న నేపథ్యంలో ప్రధాని మోదీ ఈ కీలక ప్రకటన చేయాల్సి వచ్చింది. సప్లై చైన్ పై ఒత్తిడిని తగ్గించి, ఆర్థిక వ్యవస్థకు ఉపశమనం కల్పించడమే దీని వెనుక ప్రధాన ఉద్దేశ్యం. దీని ప్రభావం మాత్రం బులియన్ మార్కెట్ ను షేక్ చేసింది.మరోవైపు వజ్రాలు, ఆభరణాల ఎగుమతులు కూడా అయిదేళ్ల కనిష్టానికి చేరుకున్నాయి. అమెరికాకు ఎగుమతులు దాదాపు సగానికి తగ్గడం దీనికి ప్రధాన కారణం. ఈ పతనం భారత ఆర్థిక వ్యవస్థపై టారిఫ్‌ల ప్రభావానికి అద్దం పట్టింది. జెమ్ అండ్ జ్యువెలరీ ఎగుమతుల ప్రోత్సాహక మండలి గణాంకాల ప్రకారం 2026-27 ఆర్థిక సంవత్సరంలో రత్నాలు, ఆభరణాల ఎగుమతులు 27.72 బిలియన్ డాలర్లకు పడిపోయాయి.కళ్యాణ్ జ్యువెలర్స్ షేర్ ధర భారీగా నష్టపోయింది. ఈ ఉదయం బోంబే స్టాక్ ఎక్స్ఛేంజీలో రూ. 389.50 ట్రేడ్ అయింది. శుక్రవారం నాటి క్లోజింగ్ సెషన్ తో పోల్చుకుంటే 8.28 శాతం నష్టపోయింది. అప్పుడు ఈ స్టాక్ రూ. 424.65 వద్ద 3.28 శాతం లాభాలతో ముగిసింది. మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 43,855.31 కోట్లు.సెన్కో గోల్డ్ షేర్ ధర దాదాపు 11 శాతం పతనమైంది. బీఎస్ఈలో రూ. 327.4 వద్ద 10.48 శాతం నష్టంతో ట్రేడింగ్ అవుతోంది. దాని మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 5,361.39 కోట్లు. శుక్రవారం సెన్కో గోల్డ్ షేర్ ధర రూ. 365.45 వద్ద 6.36 శాతం లాభంతో ముగిసింది. అప్పుడు మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 5,986.31 కోట్లు. మోదీ స్టేట్ మెంట్ ప్రభావంతో క్యాపిటలైజేషన్ లో సుమారు 500 కోట్ల రూపాయలు నష్టపోయింది.టైటాన్ షేరు ధర కూడా సోమవారం పడిపోయింది. ఈ ఉదయం బీఎస్ఈలో ఈ స్టాక్ రూ. 4,226 వద్ద 6.37% నష్టంతో ట్రేడ్ అయింది. శుక్రవారం ట్రేడింగ్ సెషన్‌లో టైటాన్ షేర్ రూ. 4,513.4 వద్ద 4.76% లాభాలతో ముగిసింది. ఇప్పుడు ఒక్కో షేర్ పై దాదాపుగా 300 రూపాయల మేర నష్టాన్ని చవి చూసింది.

# ఆయనలో రాముణ్ణి, కృష్ణుణ్ణి చూశా..
# ఆ స్పర్శతో నా జన్మ ధన్యమైంది : తనికెళ్ల భరణి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 11, మెయిన్ డెస్క్:** ప్రముఖ నటుడు, రచయిత, వాగ్గేయకారుడు తనికెళ్ల భరణి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసిన సందర్భంగా అత్యంత భావోద్వేగపూరితమైన వ్యాఖ్యలు చేశారు. ఆదివారం రాత్రి హైదరాబాద్ పర్యటన ముగించుకుని తిరుగు పయనమైన ప్రధాని మోదీని బేగంపేట విమానాశ్రయంలో భరణి కలిశారు. ఈ భేటీ అనంతరం తన మనసులోని మాటను సోషల్ మీడియా వేదికగా పంచుకుంటూ, మోదీ పట్ల తనకున్న అచంచలమైన గౌరవాన్ని చాటుకున్నారు.ప్రధాని మోదీని కలిసిన ఫోటోలను షేర్ చేస్తూ భరణి ఇలా రాశారు.. "నేను రాముణ్ణి చూడలేదు, కృష్ణుణ్ణి చూడలేదు, ఆదిశంకరుల్ని చూడలేదు, వివేకానందుణ్ణి చూడలేదు. అంటే మనం ఇప్పుడు వాళ్ళను చూడలేము కూడా. కానీ, వాళ్ళందరి అంశలతో ఉన్న మోడీ గారిని చూశాను, ముట్టుకున్నాను, ఆయన చేతిని ముద్దెట్టుకున్నాను. నా జన్మ ధన్యం" అంటూ తన అనుభూతిని అక్షరబద్ధం చేశారు. ప్రధానిని ఒక మహోన్నత శక్తిగా అభివర్ణిస్తూ ఆయన చేసిన ఈ పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది.

**ఎయిర్‌పోర్ట్ రన్‌వేపై ఆత్మీయ పలకరింపు**

హైదరాబాద్‌లో పలు కార్యక్రమాల్లో పాల్గొని ఆదివారం రాత్రి ఢిల్లీకి బయలుదేరిన ప్రధానికి వీడ్కోలు పలికేందుకు తనికెళ్ల భరణి బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. విమానం ఎక్కే ముందు రన్‌వేపై ప్రధాని మోదీ భరణితో కాసేపు ఆత్మీయంగా ముచ్చటించారు. భరణి అందించిన గౌరవానికి మోదీ కూడా అంతే ఆప్యాయంగా స్పందించారు. ఈ సందర్భంగా భరణి ప్రధాని చేతిని పట్టుకుని ముద్దాడటం అక్కడ ఉన్న వారిని ఆశ్చర్యానికి గురిచేయడమే కాకుండా, వారి మధ్య ఉన్న బంధాన్ని చాటిచెప్పింది.

**సాంస్కృతిక రాయబారిగా తనికెళ్ల భరణి**

కేవలం నటుడిగానే కాకుండా తెలుగు సంస్కృతి, ఆధ్యాత్మికతపై లోతైన అవగాహన ఉన్న భరణి, ప్రధాని మోదీలో భారతీయ పురాతన ధర్మం యొక్క ప్రతిరూపాన్ని చూశానని చెప్పడం ప్రాధాన్యత సంతరించుకుంది. గతంలో కూడా పలు సందర్భాల్లో మోదీ నాయకత్వాన్ని, ఆయన తీసుకునే నిర్ణయాలను భరణి ప్రశంసించిన సంగతి తెలిసిందే. తాజాగా మోదీని సాక్షాత్తూ రాముడు, కృష్ణుడు, వివేకానందుడి అంశగా అభివర్ణించడంతో ఆయన అభిమానులు, నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. ప్రధాని మోదీ పర్యటన ముగిసినా, ఆయనతో తనికెళ్ల భరణి సాగించిన ఆత్మీయ సంభాషణ, ఆ తర్వాత పెట్టిన పోస్ట్ ఇప్పుడు రాజకీయ, సినీ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది.

# ఈసారి యుద్ధం మామూలుగా ఉండదు
## :భారత్‌కు పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ బెదిరింపులు




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 11, ఇస్లామాబాద్:** పాకిస్తాన్ చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్ మరోసారి భారత్?పై ఆక్రోశం వెళ్లగక్కారు. భవిష్యత్?లో పాకిస్తాన్?పై ఇండియా ఎలాంటి దాడులకు పాల్పడిన ప్రతిదాడి మూములుగా ఉండదని ప్రగల్భాలు పలికారు. ఇండియా తీవ్ర పరిణామాలు ఎదుర్కొవాల్సి ఉంటుందని హెచ్చరించారు. రావల్పిండిలోని జనరల్ హెడ్ క్వార్టర్స్?లో జరిగిన ఓ కార్యక్రమంలో మునీర్ మాట్లాడుతూ.. "భవిష్యత్తులో ఇండియా పాకిస్థాన్‌పై ఏదైనా దుశ్చర్యకు పాల్పడితే ప్రతిదాడి ప్రభావం పరిమితంగా ఉండదు. అత్యంత విస్తృతంగా, ప్రమాదకరంగా, సుదూరంగా, బాధాకరంగా ఉంటుందని మన శత్రువులు తెలుసుకోవాలి" అని అన్నారు. 2025 మేలో ఇండియా, పాక్ మధ్య జరిగిన సంఘర్షణలో భారత్ కంటే పాకిస్తాన్ అవలభించిన వ్యూహాలే మెరుగైనవని బీరాలు పలికారు. గత సంవత్సరం జరిగిన సైనిక ఘర్షణ సమయంలో పాకిస్థాన్ సార్వభౌమత్వాన్ని దెబ్బతీయడానికి భారత్ విఫలయత్నం చేసిందని.. భారత్ చర్యలను పాకిస్తాన్ పూర్తి జాతీయ ఐక్యత, సైనిక బలంతో తిప్పికొట్టిందని పేర్కొన్నారు. రెండు అణుశక్తి దేశాల మధ్య సంఘర్షణ కేవలం రెండు దేశాలు, సైన్యాల మధ్య జరిగే సాంప్రదాయ యుద్ధం మాత్రమే కాదని, వాస్తవానికి అది రెండు సిద్ధాంతాల మధ్య జరిగిన యుద్ధమని.. ఈ యుద్ధంలో అల్లా దయవల్ల సత్యం గెలిచి. అసత్యం ఓటమి ఓటమి పాలైందని రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. 2025, మేలో ఇండియా, పాక్ మధ్య తలెత్తిన సైనిక ఘర్షణ ఆకస్మికంగా జరిగింది కాదని.. అది ఇండియా ఎత్తుగడలో భాగమని ఆరోపించారు. కాగా, పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా 2025 మే నెలలో ఇండియా చేపట్టిన ఆపరేషన్ సిందూర్?కు ఏడాది పూర్తి అయిన సందర్భంగా అసిమ్ మునీర్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

# 15 రోజుల్లో ఓటర్ల మ్యాపింగ్ 90 శాతం పూర్తి చేయాలి : సుదర్శన్ రెడ్డి




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 11, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** రాష్ట్రంలో కొనసాగుతున్న ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా వచ్చే 15 రోజుల్లో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను 90 శాతం పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులకు సూచించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎల్‌వోలకు గుర్తింపు కార్డులు జారీ చేయడంతో పాటు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి విస్తృత ప్రచారం చేపట్టాలని ఆదేశించారు. గ్రామాలు విడిచిపోయిన, మరణించిన ఓటర్ల పేర్లను నిబంధనల ప్రకారం తొలగించాలని, పెండింగ్‌లో ఉన్న ఫారం-7, 8 దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ కె. హరిత పాల్గొని జిల్లాలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను ప్రత్యేక కార్యాచరణతో పూర్తి చేస్తామని తెలిపారు

# త్రాగు నీటి కోసం బెజ్జూర్ జీపీ ఎదుట మహిళలు బిందెలతో నిరసన, ధర్నా., ఆందోళన

**మిషన్ భగీరథ నీళ్లు సరఫరా లేక 3నెలలు..**
**నీళ్ల సమస్య పరిష్కరించాలని, 1వ కాలనీ వాసులు.**
**సిబ్బంది నిర్లక్ష్యం మా? అధికారుల పర్యవేక్షణ లోపమా?**
**నిరసన ధర్నాకు మద్దతుగా ఆర్టీ ఐ జిల్లా డసిర్పూర్**
**నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి లింగయ్య**






**హైదరాబాద్ పల్స్ న్యూస్,మే 11, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం బెజ్జూర్ మండలకేంద్రంలో నిజీపీ ఎదుట మహిళలు బిందెలతో నిరసన ధర్నా చేపట్టారు, మద్దతుగా ఆర్టీ ఐ జిల్లా డసిర్పూర్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి లింగయ్య పాల్గొని మాట్లాడుతూ 1వ వార్డుకు నీళ్ల సరఫరా గత 3నెలల నుండి లేదని,,తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,అధికారులకు, మిషన్ భగీరది అధికారులకు సింబ్బందికి చెప్పిన పట్టించుకోవడం లేదని, ఎండ తీవ్రత దృశ్యనీళ్లు సరఫరా చేయా లని 1వ,వార్డు కాలని వాసులు జి పిఎదుట నీళ్ల సరఫరా చేయాలని నిరసన, ధర్నా నిర్వహించారు. నిద్రమత్తులో ఉన్న సిబ్బంది, అధికారులు. స్పందించి వెంటనే నీళ్లు సరఫరా చేయాలని, అన్నారు. సంబంధిత అధికారులు స్పందించివెంటనే ప్రత్యామ్నాయం ఏర్పాటు చెసివార్డు వాసులకు నీళ్ల సరఫరా చేయాలని అన్నారు. నిరసన ధర్నా కార్యక్రమం అధికారులకు అందిన సమాచారం మేరకు అధికారులు స్పందించి వార్డు వాసులకు ప్రతి రోజు ఒక టాంకర్ వాటర్ సరఫరా చేస్తామని కార్యదర్శి వైకుంఠం చరవాణి ద్వారా హామీ ఇచ్చారు. వెంటనే వార్డుకు ఇక టాంకర్ వాటర్ సరఫరా చేసారని ఇదే విదంగా రోజు సరఫరా చేస్తామని, దీనితో నిరసన ధర్నా కార్యక్రమం విరమింప చేశారు. అధికారులకు వార్డు వాసులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో 1వ వార్డు వాసులు మహిళలు పాల్గొన్నారు.

# సాయి భగీరథ్‌పై లుక్‌అవుట్ నోటీసులు జారీ చేయాలి : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 11, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిఆర్. ఎస్. ప్రవీణ్ కుమార్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కుమారుడు సాయి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసులో వెంటనే లుక్‌అవుట్ నోటీసులు జారీ చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.కేసు నమోదై మూడు రోజులు గడిచినా నిందితుడిని అరెస్ట్ చేయకపోవడంపై పోలీసుల తీరును ప్రశ్నించారు. బాధిత కుటుంబాన్ని బెదిరింపులకు గురిచేస్తున్నారని ఆరోపిస్తూ, కేసులో బండి సంజయ్‌ను ఏ2గా, సంగప్పను ఏ3గా చేర్చాలని కోరారు. నిందితుడిపై కఠినమైన పోక్సో సెక్షన్లు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో శాంతిభద్రతలు దెబ్బతిన్నాయని విమర్శించిన ప్రవీణ్ కుమార్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హోంశాఖ నిర్వహణలో విఫలమయ్యారని ఆరోపించారు. బాధిత బాలికకు న్యాయం చేయాలని, కేసుపై నిష్పక్షపాత విచారణ జరగాలని డిమాండ్ చేశారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి : కలెక్టర్ హరిత



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 11, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ కె. హరిత అధికారులను ఆదేశించారు. సమీకృత కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మట్, ఎం. డేవిడ్, జిల్లా రెవెన్యూ అధికారి వేణుతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజలు దివ్యాంగుల పెన్షన్, ఇందిరమ్మ ఇళ్లు, కుల ధృవీకరణ పత్రాలు, జీవనోపాధి సహాయం, కాలనీ సమస్యల పరిష్కారం తదితర అంశాలపై దరఖాస్తులు సమర్పించారు. పెండింగ్‌లో ఉన్న అర్జీలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు.

# బండి సంజయ్ కుమారుడి వ్యవహారంపై బీజేపీ స్పందించాలి

## డిసిసి అధ్యక్షురాలు ఆత్రం సుగుణ



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 11, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
ఆసిఫాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కుమారుడు సాయి భగీరథ్‌పై వచ్చిన ఆరోపణల విషయంలో బీజేపీ నాయకత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. మైనర్ బాలిక ఫిర్యాదుపై నమోదైన కేసు అత్యంత తీవ్రమైందని పేర్కొంటూ, ఘటనపై నిష్పక్షపాత విచారణ జరగాలని కోరారు. కేసు విచారణ పూర్తయ్యే వరకు బండి సంజయ్ నైతిక బాధ్యత వహించాలని, అవసరమైతే పదవులకు రాజీనామా చేసి విచారణకు సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, డీసీసీ ప్రతినిధులు పాల్గొన్నారు

# భారత్ పిలుపుకు ప్రపంచం ఫిదా!

## పెద్ద పులుల కోసం ఒక్కటైన 26 దేశాలు..



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 11, సెంట్రల్ డెస్క్:**
ప్రపంచవ్యాప్తంగా అంతరించిపోతున్న పెద్ద పులి జాతులను రక్షించేందుకు భారత్ వేసిన అడుగు ఇప్పుడు ప్రపంచ దేశాలను ఏకం చేస్తోంది. జూన్ 1, 2 తేదీల్లో జరగనున్న 'ఇంటర్నేషనల్ బిగ్ క్యాట్ అలయన్స్' సమ్మిట్-2026కు రంగం సిద్ధమైంది. భారత్ నేతృత్వంలో సాగుతున్న ఈ ప్రతిష్టాత్మక కూటమిలో చేరేందుకు ఇప్పటికే పద్నాలుగు దేశాలు తమ భాగస్వామ్యాన్ని ధృవీకరించగా, తాజాగా సౌదీ అరేబియా 26వ సభ్యదేశంగా చేరేందుకు సంసిద్ధత వ్యక్తం చేయడం విశేషం.ఆసియా, ఆఫ్రికా, అమెరికా ఖండాల్లోని 95 దేశాలకు భారత్ ఆహ్వానాలు పంపింది. పులి, సింహం, చిరుత, మంచు చిరుత, చీతా, జాగ్వార్, ప్యూమా అనే ఏడు ప్రధాన జాతుల సంరక్షణే ఈ కూటమి ఏకైక లక్ష్యం. సౌదీ అరేబియా రాజకుటుంబం ఈ కూటమిలో చేరాలనే తమ నిర్ణయాన్ని భారత పర్యావరణ మంత్రిత్వ శాఖకు అధికారికంగా తెలియజేసింది. సౌదీ చేరికతో మధ్యప్రాచ్యంలో జీవవైవిధ్య పరిరక్షణకు కొత్త ఊపు రానుంది.

**వన్యప్రాణుల రక్షణే.. అసలైన వాతావరణ చర్య!**
గత ఏడాది బ్రెజిల్‌లో జరిగిన 'కాప్-30' సదస్సులో భారత పర్యావరణ మంత్రి భూపేందర్ యాదవ్ ఐబీసీఏ ప్రాముఖ్యతను ప్రపంచానికి వివరించారు. "పెద్ద పులులు ఎక్కడ అభివృద్ధి చెందుతాయో, అక్కడ అడవులు ఆరోగ్యంగా ఉంటాయి. వన్యప్రాణుల సంరక్షణ అనేది కేవలం జంతువులను కాపాడటం కాదు, అది ఒక శక్తివంతమైన వాతావరణ చర్య" అని ఆయన నొక్కి చెప్పారు. ఈ భారీ జీవులు పర్యావరణ వ్యవస్థలో అగ్రస్థాన మాంసాహారులుగా ఉంటూ, ప్రకృతి సమతుల్యతను కాపాడుతాయని ఆయన వివరించారు.

**ఐబీసీఏ ప్రధాన లక్ష్యాలు ఇవే:**
అంతర్జాతీయ సహకారం: పులి, సింహం, చిరుత, మంచు చిరుత, చీతా, జాగ్వార్, ప్యూమా జాతుల రక్షణకు వివిధ దేశాలను ఒకే తాటిపైకి తీసుకురావడం.
జ్ఞాన మార్పిడి: సంరక్షణలో ఎదురయ్యే సవాళ్లు, సాంకేతిక పరిష్కారాలను దేశాల మధ్య పంచుకోవడం.
సామర్థ్య నిర్మాణం: ఆవాస దేశాలకు అవసరమైన సాంకేతిక సహాయం, నిధుల సమీకరణలో మద్దతు ఇవ్వడం.
ప్రకృతి ఆధారిత పరిష్కారాలు: అడవులు, గడ్డిభూములు, జలవనరులను కాపాడటం ద్వారా కార్బన్ నిల్వలను పెంచడం.
తడోబా పులి.. కళ్లు చెదిరే రాజసం. చూస్తే ఒళ్లు గగుర్పొడవాల్సిందే!

**కూటమిలో సభ్యదేశాలు ఇవే..**
ప్రస్తుతం భారత్, రష్యా, బంగ్లాదేశ్, భూటాన్, నేపాల్, శ్రీలంక, కెన్యా, ఈజిప్ట్, మలేషియాతో సహా మొత్తం 25 దేశాలు ఇందులో సభ్యులుగా ఉన్నాయి. కాగా, కజకిస్థాన్, నమీబియా, థాయిలాండ్, ఈక్వెడార్, వియత్నాం దేశాలకు పరిశీలక హోదా కల్పించారు. భారత్ ప్రారంభించిన ఈ ప్రపంచ స్థాయి చొరవ, భవిష్యత్ తరాలకు మన గ్రహం యొక్క సహజ వారసత్వాన్ని అందించడంలో కీలక పాత్ర పోషించనుంది. జూన్ మొదటి వారంలో జరిగే ఈ సదస్సు, ప్రపంచ వన్యప్రాణి చరిత్రలో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలకబోతోంది.

# కాలువ ఏర్పాటు పై మాట నిలబెట్టుకోవాలని ప్రభుత్వ విప్ బీర్ల కు బిఆర్ఎస్ వినతి




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 11, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** కాలేశ్వరం 15 పేస్ కాల్వ ఏర్పాటు చెసి మాట నిలబెట్టుకోవాలకొని రాజపేట మండల రైతులకు న్యాయం చేయాలని, గొలుసు కట్టు చెరువులను నింపాలని కోరుతూ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కు జలసాధన సమితి కన్వీనర్ ఎర్ర గోకుల జస్వంత్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు వినతి పత్రం ప్రభుత్వ విప్ బీర్లకు సోమవారం అందజేశారు. అసెంబ్లీ ఎలక్షన్ ప్రచారంలో ఆరు నెలల్లో కాలువల ద్వారా రాజపేట మండలానికి సాగునీరు తెస్తానని ఇచ్చిన హామీని గుర్తు చేశారు. రెండున్నర సంవత్సరాలు కావస్తున్న ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోవడంతో మండలంలోని రైతులు నిరాశతో ఉన్నట్లు కష్టనష్టాలు కొనసాగుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జలసాధన సమితి కన్వీనర్ ఎర్ర గోకుల జస్వంత్, మదర్ డైరీ డైరెక్టర్ సంధిల భాస్కర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, మాజీ ప్రజాప్రతినిధుల ఫోరం జిల్లా అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మర్ల నాగరాజు, సామల రమేష్, దూది వెంకటాపురం దగ్గుల విష్ణు, అంకతి నరసయ్య తదితరులున్నారు. జలసాధన సమితి కన్వీనర్ ఎర్ర గోకుల జస్వంత్ ఆధ్వర్యంలో వినతి పత్రం ప్రభుత్వ విప్ బీర్లకు అందజేశారు.

# విద్యార్థినుల భవిష్యత్తుకు మెరుగైన వసతులు కల్పిస్తాం : కలెక్టర్ హరిత




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 11, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి::**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో రెబ్బెన మండలం గంగాపూర్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో అదనపు తరగతి గదులు, బాలికల ప్రత్యేక టాయిలెట్ల నిర్మాణ పనులకు కలెక్టర్ కె. హరిత, ఎమ్మెల్యే కోవా లక్ష్మి భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. బాలికల కోసం ప్రత్యేక టాయిలెట్లు, అదనపు తరగతి గదులు నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. సీఎస్ఆర్, ఉపాధి హామీ, సర్వ శిక్ష అభియాన్ నిధులతో పాఠశాలల్లో వసతులు మెరుగుపరుస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు వేసవి శిబిరాలు, 10వ తరగతి మరియు ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు ప్రత్యేక కోచింగ్ నిర్వహిస్తున్నామని చెప్పారు. అనంతరం తుంగెడ జడ్పీహెచ్ఎస్‌లో ప్రీ ఫ్యాబ్రికేటెడ్ టాయిలెట్ గదిని ప్రారంభించారు






Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.